తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
15 డిసెంబర్ 2024
పేజీలు : 08
Follow :

# యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి

## మల్టీ డిపార్ట్మెంట్ కమిటి కన్వీనర్ గుంజపడుగు రఘుపతి

యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 14 (జనంసాక్షి): యంత్రాలను పూర్తి స్థాయి లో వినియోగించుకొని యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని మల్టీ డిపార్ట్మెంట్ కమిటి కన్వీనర్ గుంజపడుగు రఘుపతి అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ-3 ఏరియాలోని ఓ.సి.పి-1 ఉపరితల గనిలోని బేస్ వర్క్‌షాప్ విభాగం నందు శనివారం మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడంతోపాటు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో అందరం భద్రతతో విధులు నిర్వహిస్తూ లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేపసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి



పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు రమేష్, జి.శ్రీనివాసరావు, ఫైనాన్స్ ఏజియం పి.శ్రీనివాసులు, ఐఈ డిజిఎం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, సీహెచ్పి డిజియం కాశివిశ్వేశ్వరరావు, డివైపియం వల్లకొండ సునీల్ ప్రసాద్, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**ఓసిపి-1 ప్రాజెక్టులో మల్టీ డిపార్ట్మెంటల్ టీం సభ్యుల సమావేశము...**

సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టులో మల్టీ డిపార్టుమెంట్ టీం సభ్యులు ప్రాజెక్టు స్థితిగతులను తెలుసుకుని, ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను తెలియజేస్తూ ఉద్యోగుల అభిప్రాయాలను అడిగి





# పౌష్టికాహారంతో పిల్లల ఎదుగుదల సాధ్యం

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

పెద్దపల్లి/ధర్మారం,డిసెంబర్ 14(జనంసాక్షి) : మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల ఎదుగుదల సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శనివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం మండలంలోని బాలికల మినీ గురుకుల పాఠశాల, మల్లాపూర్ లోని సాంఘిక సంక్షేమ గురుకులాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి సందర్శించారు.ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెన్యూ ను ప్రభుత్వ విప్ జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. పాఠశాలలోని విద్యార్థులు తల్లిదండ్రుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల ఎదుగుదల నమోదు అవుతుందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి, నూతన డైట్ ప్రవేశ పెట్టామని అన్నారు.డేట్ చార్జీలతో పాటు గతంలో 55 రూపాయలు ఉన్న కాస్మెటిక్ చార్జీలను 175 రూపాయలకు, 75 రూపాయలను 275 రూపాయలకు, 62 రూపాయల నుంచి 200 రూపాయలకు పెంచడం జరిగిందని అన్నారు. వారం రోజులలో పిల్లలకు

మిగతా 2లో..



# ఆశా సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

బోధన్, డిసెంబర్ 14 ( జనంసాక్షి ) : ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం సాలూర మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ఆశా కార్యకర్తలు వినతిపత్రం అందించారు. గ్రామాలలో ఎన్నో సంవత్సరం నుండి ప్రజలకు సేవ చేస్తున్నప్పటికీ చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారిందని వారు స్పష్టం చేశారు. కనీస వేతన చట్టం అమలు చేయడంతో పాటు ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆశా కార్యకర్తలు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారంకు సుముఖంగా ఉందని స్పష్టం చేశారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు

## - పెద్దపల్లి ఎమ్మెల్యే సి ఎచ్ విజయ రమణారావు - విద్యార్థులకు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా చర్యలు

## - భూపతిపూర్ బాలుర బీసీ రెసిడెన్షియల్ పాఠశాల అండ్ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే

పెద్దపల్లి,డిసెంబర్ 14(జనంసాక్షి) : రాష్ట్రంలో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి నియోజకవర్గం సుల్తానాబాద్ మండలం భూపతి పూర్ లోని బాలుర బిసి గురుకుల పాఠశాల %డ% జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు.కామన్ డైట్ మెన్యు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు బ్యాండ్ మేళాలు వాయిద్యాలు వాయిస్తూ జిల్లా అధికారులు గురుకుల పాఠశాల సిబ్బంది విద్యార్థులు పూలు జల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా



రూపొందించిన కొత్త డైట్ మెన్యూ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. పాఠశాలలోని విద్యార్థులు తల్లిదండ్రుల అభిప్రాయాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ మానవ వనరులే రాష్ట్రంలోని బలమైన వనరులని, వీరి అభివృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి దాగి ఉందని అన్నారు. ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృఢ నిశ్చయంతో అడుగులు

మిగతా 2లో..

## యంత్రలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి

తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2024-25 సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా. 2025-26 సంవత్సరంలో కంపెనీ లక్ష్యాలు, భూగర్భగనుల యంత్రముల వినియోగం, ఉపరితల గనుల భారీ-యంత్రముల వినియోగం, సింగరేణి సంస్థలో అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలపై మల్టీ డిపార్ట్మెంటల్ టీం సభ్యులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉద్యోగులకు వివరించి ఉద్యోగుల నుండి వారి అభిప్రాయాలు, సూచనలు సలహాలు తీసుకొవడం జరిగిందన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన యంత్రాలను పూర్తి పని గంటలు వినియోగించి రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని, గనిలో ఉత్పత్తి సజావుగా సాగలంటే వాహనాల మరమత్తులు సకాలంలో పూర్తి చేసి అందించాలని జీఎం ఉద్యోగులకు సూచించారు. అనంతరం వారు రక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం ప్రతినిధి నర్సింహులు, ఓసిపి-3 ప్రాజెక్ట్ అధికారి ఎస్.మధుసూదన్, మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఎస్ఓటుజీఎం ఏం.రాముడు, డిజిఎం (పర్సనల్) ఎస్.అనిల్ కుమార్, డిజిఎం (ఐఈడీ) మురళీకృష్ణ, ఫైనాన్స్ అధికారి తిరుపతి రెడ్డి, గని మేనేజర్ భారత్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, సంక్షేమాధికారి రాజు, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు

వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి, నూతన డైట్ ప్రవేశ పెట్టామని అన్నారు.ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు రాష్ట్రంలోని 8 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడతాయని, దీని వల్ల ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం 470 కోట్లు అదనపు భారం పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఖజానా పై భారం పడిన పిల్లల భవిష్యత్తు కోసం భరిస్తున్నామని, వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో ఈ రోజు వారిని ఆహ్వానించామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి నెలల తరబడి గురుకులాల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వీటిని పరిశీలించి పూర్తి స్థాయిలో క్లియర్ చేశామని అన్నారు. గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇకపై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించ కుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో పిల్లల ఎదుగుదల సాధ్యం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ఎటువంటి భోజనం పెట్టాలో తెలియజేస్తూ పక్కా మెనూ గురుకులాలలో సామాగ్రి భద్రపరిచేందుకు స్పష్టమైన ప్రోటోకాల్ ప్రభుత్వం తయారు చేసిందని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి 8 సంవత్సరాల తరువాత డైట్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని అన్నారు. ద్రవయోల్బణం కారణంగా ధరలు పెరగడంతో గురుకులాలలో కొంత ఆహార నాణ్యత తగ్గిందని దీనిని గమనించిన ప్రభుత్వం ప్రస్తుత ధరలకు అనుగుణంగా డేట్ చార్జీలు పెంచడం వల్ల ఆహార నాణ్యత మరింత మెరుగ్గా గురుకులాల్లో అమలు అవుతుందని అన్నారు. డైట్ చార్జీలు పెరగడం వల్ల ఆహార నాణ్యత ను మెరుగ్గా అమలు చేయడం, మరింత పర్యవేక్షణ సాధ్యమవుతుందని అన్నారు. .అనంతరం ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ ధర్మారంలోని బాలికల మినీ గురుకుల పాఠశాలను సందర్శించారు.మల్లారం లోని గురుకులంలో విద్యార్థులకు వేడి నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని, ధర్మారం మేని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు బెడ్లు అందించేందుకు నిధులు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఓ వీర బుచ్చయ్య, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి - షాది ముభారఖ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి/ఓదెల,డిసెంబర్ 14(జనంసాక్షి) : మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఓదెల మండలంలోని పలు గ్రామాలకు చెందిన 72 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు రూ. 72,08,352 /- రూపాయల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి చెక్కులను పంపిణి చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ వివాహం జరిపిన ఆ కుటుంబానికి అండగా నిలవాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తుందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ రైతు రుణమాఫీ 500 బోనస్ తో పాటు సంక్రాంతికి రైతు భరోసా అందిస్తున్నామన్నారు.పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ కూడా వడ్ల గింజ కట్టింగ్ లేకుండా కొనుగోలు చేసి రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేసామన్నారు.యాసంగిలో సన్నవడ్లు సాగు చేసుకున్న రైతులకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ అందిస్తుందన్నారు.సంక్రాంతి తర్వాత రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అందిస్తుందన్నారు.ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన

**- కొలుముల దామోదర్ యాదవ్ (ఎన్ ఆర్ ఐ) కెనడా**



పెద్దపల్లి,డిసెంబర్ 14(జనంసాక్షి) :

ధర్మారం మండల కానంపల్లి గ్రామ రజక కమ్యూనిటీ నిరుపేద కుటుంబానికి చెందిన మహారాజు సౌమ్య ఇల్లు ప్రమాదవశాత్తు గత నెల 11వ తారీఖున మంటల్లో పూర్తిగా కాలిపోగా రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబానికి తినడానికి కూడా తిండి లేక ఇబ్బంది పడుతున్న సమయంలో గ్రామ నాయకులు కొలుముల దామోదర్ యాదవ్ ఎన్నారై కెనడా కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి శనివారం తాత్కాలికంగా 5000/- ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం పంపగా కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ఇంచార్జ్ వేల్పుల నాగరాజు, రజక సంఘం మండల అధ్యక్షులు గుడి కందుల ఎల్లయ్య, తో కలిసిఅందజేశారు.ఈ కార్యక్రమంలో కంసాని ఎల్లయ్య, సంపత్, రాపల్లి సుజాత, ప్రతిభ బేగం, సురేష్, అజేయ్, పాల్గొన్నారు, అనంతరం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎంతో దయ హృదయంతో ఎక్కడో విదేశాల్లో ఉంటూ మా కుటుంబానికి స్పందించి ఆర్థిక సహాయం పంపినందుకు కొలుముల దామోదర్ యాదవ్ ఎన్నారై కి కృతజ్ఞతలు తెలిపారు.

## లోక్ అదాలత్ లతో ఇరువర్గాలకు న్యాయం

**- జడ్జి దుర్గం గణేష్**

సుల్తానాబాద్,డిసెంబర్ 14(జనంసాక్షి) : లోక్ అదాలత్ లతో ఇరువర్గాలకు సమ న్యాయం జరుగుతుందని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం మండల న్యాయసేవాదికర సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ రాజీ మార్గం ద్వారా ఇరు పక్షాల అంగీకారంతో లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవచ్చునని, కక్షి దారులకు సత్వర న్యాయం అందుతుందని అన్నారు. తమ కేసుల సత్వర పరిష్కారం కొరకు కక్షి దారులు లోక్ అదాలత్ లను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సెకండ్ క్లాస్ స్పెషల్ మేజిస్ట్రేట్ నేరెళ్ళ శంకరయ్య, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పెగడ శ్యాం సుందర్, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజిపి దూడం ఆంజనేయులు, సిఐ సుబ్బారెడ్డి, న్యాయవాదులు ఆవుల లక్ష్మి రాజం, మాడూరి ఆంజనేయులు, ఆకారపు సరోత్తం రెడ్డి లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



## మహిళలకు, పిల్లలకు ఆటల పోటీలు

యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 14 (జనంసాక్షి): సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం కమ్యూనిటీ హాల్ నందు మహిళలకు, పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటిలలో రన్నింగ్, బాల్తో, బాంబ్ ఇన్ సిటి, మ్యూజికల్ చైర్ తదితర ఆటలను ఆడించారు. ఈ పోటిలలో 8వ కాలనీ, పోతన కాలనీ మహిళలు పాల్గొన్నారు. ఈ పోటిలలో గెలుపొందిన వారికి 23న సింగరేణి దినోత్సవం రోజున డా॥ ఎపిజే అబ్దుల్ కలాం స్టేడియం నందు జరిగే ప్రదాన వేడుకలలో ఏరియా జీఎం బండివెంకటయ్య చేతుల మీదుగా బహుమతులను అందించడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమములో క్రీడల సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, కమ్యూనికేషన్ సెల్ అండ్ సేవా కో-ఆర్డినేటర్ బి.దేవ రెడ్డి, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ పార్టీ నూతన నియమాకాలు





సుల్తానాబాద్,డిసెంబర్ 14(జనంసాక్షి) : ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర కార్యదర్శి చిలువేరి శ్రీకాంత్ మహారాజ్, జిల్లా అధ్యక్షులు కనుకం గణేష్ మహారాజ్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండల ధర్మ సమాజ్ పార్టీ నూతన అధ్యక్షునిగా మండలంలోని రాముని పల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఆవునూరి సతీష్ కుమార్ ను మండల అధ్యక్షునిగా నియామకం చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు కనుకం గణేష్ మహారాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ అధ్యక్షునిగా పూసాల గ్రామానికి చెందిన ఆషాడం ముఖేష్ ను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ ధర్మసమాజ్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థలతోపాటు మున్సిపల్ ఎన్నికల్లో ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థులను పోటీలో దింపేందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## సామాజిక సేవను గుర్తించి దీకొండ భూమేష్ కు అవార్డు ప్రధానం

సుల్తానాబాద్,డిసెంబర్ 14(జనంసాక్షి) : మండలంలోని ఐతురాజు పల్లి గ్రామానికి చెందిన సామాజిక సేవకులు మాజీ ఎంపిటిసి సభ్యులు దీకొండ భూమేష్ కు నల్ల రాధాకృష్ణ హైదరాబాదులో బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ దీకొండ భూమేష్ తండ్రి స్మారకార్థం వైకుంఠ దామంతోపాటు పలు సేవా కార్యక్రమాలు చేసినందుకు గాను, నేషనల్ బహుజన సాహిత్య అకాడమీ గుర్తించి అవార్డును ప్రధానం చేసినట్లు తెలిపారు.రానున్న రోజులలో దీకొండ భూమేష్ మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలనిసూచించారు. తనకు అవార్డు ప్రదానం చేసినందుకుగాను దీకొండ భూమేష్ నల్ల రాధాకృష్ణతోపాటు పలువురికి కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని తల్లిదండ్రుల ఆశయాలు సాధించాలి..







ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 14, (జనంసాక్షి) : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని తల్లిదండ్రుల ఆశయాలు సాధించాలని రాజన్నసిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ విద్యార్థులకు సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో శనివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ కామాన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి హస్టల్లో ఒకే రకమైన భోజనం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కామాన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో ఉన్న డైట్ చార్జీలు 8 సంవత్సరాల తర్వాత 40 శాతం ప్రస్తుత ప్రభుత్వం పెంచిందన్నారు. కస్మోటిక్ చార్జీలను 16 సంవత్సరాల తర్వాత 200శాతం పెంచిందన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థుల ఎదుగుదల, ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తుందన్నారు. విద్యార్థిని విద్యార్థులు చిన్నతనంలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటి సాధనకు నిరంతరం కష్టపడాలన్నారు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చని అందరూ తమ లక్ష్యాలను చేరుకుని తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఒత్తిడి నుండి దూరం కావడానికి యోగ మెడిటేషన్ వంటివి అలవర్చుకోవాలని, విద్యార్థి దశలో సోషల్ మీడియా, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని, వాటి వలన జీవితాలు నాశనం అవుతాయన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో



కలిసి ఎస్పీ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రగతి పాఠశాల విద్యార్థులను అభినందించిన డీఈవో మాధవి



రామగిరి, డిసెంబర్ 14(జనంసాక్షి) : ఎన్టిపిసి టిటిఎస్ లోని జడ్పీ స్కూల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్, ఇన్ స్పైర్ లో భాగంగా డిసెంబర్ 11 నుండి 14 మూడు రోజుల పాటు కొనసాగిన వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రగతి పాఠశాలకు చెందిన విద్యార్థినులు రూపొందించిన నమూనాలను ప్రదర్శించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమమైన నమూనాలను న్యాయ నిర్ణేతలు ఎంపిక చేయగా జూనియర్ లెవెల్ విభాగంలో
ఫుడ్, హెల్త్ అండ్ హైజీన్ జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి గా డి.అంజన శ్రీ, ఎం. వర్షిణి సీనియర్ లెవల్ విభాగంలో మ్యాస్ - పార్క్ జిల్లాస్థాయి ద్వితీయ బహుమతి గా బి సహస్ర, అంజుమ్ జబీన్ లు నిలిచారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష డీఈవో మాధవి విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్లు, బహుమతులు అందజేయడం జరిగింది. ఈ ఉత్తమమైన నమూనాలను ఏర్పాటు చేసిన గైడ్ సత్యనారాయణ ని టీచర్స్ అపూర్వ, కృష్ణమూర్తి, రవీందర్ మరియు అధ్యాపక బృందాన్ని పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి అభినందించారు.

## రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి, విద్యార్థుల భవిష్యత్తుకు పెద్దపీట వేస్తుంది..

### మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్..

జమ్మికుంట, డిసెంబర్ 14 (జనం సాక్షి): రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం స్థానిక బీసీ వెల్ఫేర్ పాఠశాలలో కాస్మోటిక్ చార్జీల పెంపు, కామన్ డైట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భోజన సదుపాయం విషయంలో డైట్,కాస్మోటిక్ చార్జీల పెంపు చరిత్రాత్మక ఘట్టమని తెలిపారు. వసతి గృహాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్టర్ బి. ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారి హేమలత, ప్రిన్సిపాల్ సిఎచ్. లచయ్య, పేరెంట్ కమిటీ సభ్యులు రజినీకర్, లావణ్య, అలాగే ఎస్సీ గర్ల్స్ హాస్టల్ గణేశ్ నగర్ లో కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ , సౌందర్య హాస్టల్ వార్డెన్, విద్యార్థులతొ పాటు పలువురు పాల్గొన్నారు

## ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలని జిల్లా వైద్యాధికారిణి రాజశ్రీకి వినతి



బోధన్, డిసెంబర్ 14 ( జనంసాక్షి ) : సాలూరు మండల కేంద్రంలోని ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని శనివారం జిల్లా వైద్యాధికారిని రాజశ్రీని సాలూర గ్రామస్తులు కోరారు. ఆస్పత్రిలో శాశ్వత వైద్యాధికారిని నియమించడంతోపాటు ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకుందని దాంతో ఇక్కడ విధులు నిర్వహించే వైద్యాధికారులు సిబ్బందితోపాటు వైద్యం చేయించుకునేందుకు వచ్చే రోగులు సైతం భయం గుప్పెట్లో జీవించాల్సి వస్తుందని గ్రామస్తులు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న భవనాన్ని వెంటనే కూల్చివేసే విధంగా చర్యలు తీసుకుంటే తప్ప నూతన భవన నిర్మాణంకు నిధులు మంజూరు కావని, ఈ విషయంలో వైద్యాధికారులు చొరవ చూపాలని వారు కోరారు. అలాగే అదరపు గది నిర్మాణం ద్వారా 108 సిబ్బందికి వసతి సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్, గ్రామస్తులు అల్లె రమేష్, సొక్కం రవి, డిస్కో సాయిలు, బిహారి మందర్న రవి తదితరులు కోరారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు

### విద్యార్థులకు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా చర్యలు

### 40% డైట్ చార్జీలు, 200% కాస్మెటిక్ చార్జీలను పెంచిన ప్రజా ప్రభుత్వం

### జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల డిసెంబర్ 14 (జనంసాక్షిబ్యూరో)
జగిత్యాల జిల్లా మల్యాల మండలంరెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని లాంచ్ చేసిందని అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలంలోని తాటి పెల్లి ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జగిత్యాల భవాని నగర్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికల) పాటు పెద్దాపూర్ గురుకుల పాఠశాల కలెక్టర్ పాల్గొన్నారు.అనంతరం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా తయారు చేసిన కొత్త డైట్ మెన్యూ ను జిల్లా కలెక్టర్ బి , సత్య ప్రసాద్ ప్రారంభించారు. ప్రజా ప్రభుత్వంలో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో ఈ రోజు వారిని ఆహ్వానిస్తున్నామని అన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నేటి నుండి నూతన డైట్ మెస్ చార్జీలు పెంచడం జరిగింది.నేటి నుండి అమల్లోకి వచ్చిందని. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని పిల్లలతోపాటు ఉపాధ్యాయులు కూడా కలిసి భోజనం చేసారని తెలిపారు.అలాగే విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించడం కోసమే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు.కచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తూ రిజిస్టర్ నమోదు చేస్తూ పాటించాలని సూచించారురోజువారి భోజనం బాగుందా లేదా అని విద్యార్థుల కమిటీ ద్వారా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు.విద్యార్థులందరూ మంచిగా చదువుకొని పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు తెలిపారు. గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇక పై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించ కుండా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడ లోటు లేకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, ఉపాధ్యాయులు అంతే జాగ్రత్తగా చూసుకోవాలని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని తెలిపారు.
డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మెటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు కలెక్టర్ తెలిపారు . వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు . ఈ కార్యక్రమంలో, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజు కుమార్, మెట్ పెల్లి ఆర్డీవో, శ్రీనివాస్, తహసిల్దార్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని హాస్టల్లో ఒకే ఒకే తరహా భోజనం

- కామన్ డైట్ మెనూ ప్రారంభం
- విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ప్రభుత్వ విప్ 'ఆది'



వేములవాడ, డిసెంబర్ 14 (జనంసాక్షి):ప్రభుత్వానికి చెందిన అన్ని హాస్టళ్లలో విద్యార్థులందరికీ ఒకే తరహా భోజనం అందించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న న్యూ కమాన్ డైట్ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ స్కూల్(గర్ల్స్ మానాల) లో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గది, బియ్యం కూరగాయలను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో కామన్ డైట్ మెనూ ను ప్రారంభించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సరదాగా నృత్యాలు చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గురుకులాల్లో చదువుతున్న ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ లలో బలమైన ఆహారాన్ని అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు ,ఎమ్మెల్యేలు శనివారం రోజు హాస్టల్ లలో సందర్శిస్తున్నారని వివరించారు.గురుకులాల్లో చదువుతున్న 8 లక్షల మంది బలమైన ఆహారం అందించాలని నిపుణులైన డాక్టర్ ల సమక్షంలో డైట్ మెనూ ఏర్పాటు చేసుకుంటున్నా మని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకాల్లో ఒకే రకమైన డైట్ ను నేడు ప్రారంభం చేశామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణం లో నేడు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.మన ఇంట్లో పిల్లలకు ఏ విదంగా ఆహారం అందిస్తున్నామో ప్రజా ప్రభుత్వంలో గురుకులల్లో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలు దాగివున్న ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ప్రోత్సాహం అందించాలని కోరారు.పాఠశాలలోనే 15 మంది విద్యార్థులకు ఒక గ్రూపుగా తీసుకొని వారి ఏ సబ్జెక్టుల వారీగా రివ్యూలు నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తుందన్నారు. గతంలోనే ఐటిఐ లను ఏటీసీలుగా అప్డేట్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. త్వరలోనే 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు.విద్యార్థులను సరిగా పట్టించుకోకుండా బాధ్యత రహితంగా ప్రవర్తిస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.ప్రజా ప్రభుత్వనీలో గురుకులాల్లోని పిల్లలను తమ ఇంటి పిల్లలుగా భావించి వారికి పౌష్టికారమైన ఆహారం నాణ్యమైన భోజనం అంద చేయడం జరుగుతుందని వివరించారు.అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచామని వెల్లడించారు.గతంలో మూడు నుంచి ఏడవ తరగతి వరకు రూ. 950 డైట్ చార్జీలు ఉండగా, నేడు రూ. 1330గా ,8 నుంచి 10 వ తరగతి వరకు రూ.1100 ఉండగా నేడు రూ. 1540, ఇంటర్ నుండీ పీజీ వరకు రూ. 1500 ఉండగా నేడు రూ.2100 ప్రభుత్వం పెంచిందని తెలిపారు.గతంలో ఉన్న కాస్మోటిక్ చార్జీలను మూడు నుంచి ఏడవ తరగతి వరకు కాస్మోటిక్ చార్జీలు 55 ఉండగా నేడు 175గా ,8 నుండీ 10 వ తరగతి వరకు 75 ఉండగా నేడు 275 కు పెంచడం జరిగిందన్నారు ,రాబోయే కాలంలో ఆరోగ్యంగా ఉంటూ మానసికంగా బలంగా ఉంటూ తెలంగాణ అభివృద్ధిలో మీరంతా భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.. కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నామని తెలిపారు.మన ప్రాంతంలో రుద్రంగి మండల కేంద్రానికి నూతన ఏటీసీ సెంటర్ మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఏటీసీల్లో చదివిన విద్యార్థులకు భవిష్యత్తులో స్కిల్స్ పెంపొందించడంతోపాటు ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,తహసిల్దార్ మహేశ్, సీఐ వీరప్రసాద్,మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలి



వేములవాడ (జనంసాక్షి): క్రీడాకారులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వేములవాడ రూరల్ మండలం అధ్యక్షుడు, బిజెపి నాయకులు దానే తిరుపతి అన్నారు. రూరల్ మండలంలోనినూకలమర్రి గ్రామంలో చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రామీణ కబడ్డీ పోటీలకు నూకలమర్రి యూత్ క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా దానె తిరుపతి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని గ్రామీణ క్రీడాకారులకు రాజకీయలకు అతీతంగా మరింత ప్రోత్సాహం అందించి రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని కోరారు, క్రీడల వల్ల మానసిక ఉల్లాసం శారీరక ధ్రుడత్వం లభిస్తుంది అన్నారు .క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనడానికి ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి ప్రయాణించడం వల్ల స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకలమర్రి ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గుడిసె సదానందం, బిజెపి నాయకులు మంద రాజేందర్, జంగం వంశీ, సామోజీ గౌతమ్, చైతన్య యూత్ అధ్యక్షులు చెందనం కిషోర్, గౌతమ్,చైతన్య యూత్ క్లబ్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ(జనంసాక్షి)
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు స్వామివారి దర్శనానికి భారీగా తరలి వచ్చారు. కల్యాణకట్ట, ఆలయ పరిసరాలు, క్యూలైన్లు, పార్కింగ్ ప్రాంగణం, పట్టణ వీధులు భక్తులతో సందడిగా మారాయి. ముందుగా భక్తులు కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. కోడె మొక్కులను కుటుంబ సమేతంగా చెల్లించుకున్నారు. పరివార దేవతలను దర్శించుకున్నారు. గండా దీపంలో నూనె పోసి గండాలు తొలగాలని వేడుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగ కుండా ఆలయ అధికారులు, సిబ్బంది పర్యవేక్షించారు. శని, ఆదివారాలు రెండు రోజులు సెలవు దినం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారని అధికారులు తెలిపారు.

## విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపిన 'యువ ఫౌండేషన్'

- ఫౌండేషన్లో ఉచిత శిక్షణ పొంది స్టాఫ్సెలక్షన్కమిషన్లో ఉద్యోగం అభ్యర్థులు



వేములవాడ (జనంసాక్షి):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కి చెందిన యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొంది ఇద్దరు యువకులు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ జనరల్ డ్యూటీ విభాగం లో ఉద్యోగాలు సాధించారని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ తెలిపారు.వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామానికి చెందిన అరవింద్ ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ , కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన రాకేష్ సెంట్రల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటీ ఫోర్స్ విభాగాలలో ఇటీవల జరిగిన స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్ష లో అర్హత సాధించి ఉద్యోగాలు పొందారు. ఈ సందర్బంగా రాజశేఖర్ మాట్లాడుతూ గత ఆరు నెలలు గా యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొంది యువకులు ఉద్యోగాలు సాధించారు అని యువకులు సమయం వృధా చేయకుండా చెడు వ్యాసనాలకు అలవాటు పడకుండా ఉన్నత లక్ష్యం పెట్టుకొని దాని కోసం ప్రయత్నం చేసి విజయం సాదించాలి అని కోరారు. అభ్యర్థులు మాట్లాడుతూ దేశం కోసం తమ వంతు బాధ్యత ని నిర్వహిస్తాం అని మాకు అన్ని విధాలుగా సహకారం అందించిన కానిస్టేబుల్ రాజశేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్బంగా కానిస్టేబుల్ రాజశేఖర్ ని, ఉద్యోగం సాధించిన యువకులను వేములవాడ రూరల్ ఎస్ ఐ మారుతీ అభినందించారు.



## వైజ్ఞానిక ప్రదర్శనలో బేగంపేట విద్యార్థి ప్రతిభ

రామగిరి, డిసెంబర్ 14(జనంసాక్షి) :
రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన ఇల్లందుల రామ్ చరణ్ జిల్లా స్థాయిలో జరిగిన వైజ్ఞానిక పోటీలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచాడు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న రామ్ చరణ్ ప్లాస్టిక్ నుండి పెట్రోల్ డీజిల్ తయారు చేసే విధానాన్ని రూపొందించి ఎన్ టి పి సి లో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక పోటీల్లో ప్రదర్శించడం జరిగింది. జిల్లా కలెక్టర్ డీఈవో అధికారులు పలువురు ఉపాధ్యాయులు రామ్ చరణ్ ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ తల్లిదండ్రులైన ఇల్లందుల సంజీవ్ శోభారాణి లను గ్రామస్తులు అభినందించారు.

## ఉపాధ్యాయ సంఘాలు సస్పెండైన ప్రభుత్వ ఉపాధ్యాయుడికి న్యాయం చేయాలి.. ఇంగ్లీష్ లెక్చరర్ భాస్కర్

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 14, (జనంసాక్షి) :
ఉపాధ్యాయ సంఘాలు సస్పెండైన ప్రభుత్వ ఉపాధ్యాయుడికి న్యాయం చేయాలని శనివారం ఉపాధ్యాయ సంఘాలను ఇంగ్లీష్ లెక్చరర్ భాస్కర్ కోరారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన ఇంగ్లీష్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు లింగాల రాజు ఆంగ్ల బాషాలో నైపుణ్యం కలిగిన వ్యక్తి అని అన్నారు. రాష్ట్రంలో ఇంగ్లీష్ మీడియంను ప్రభుత్వ పాఠశాలలుగా తీర్చి దిద్దడానికి అప్పటి మండల విద్యాధికారి మంకు రాజయ్యకు తోడుగా ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. అలాంటి ఆంగ్ల భాషాలో నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయడం ఎంతో బాధకరమైన విషయం అన్నారు. లింగాల రాజు ద్వారా చాల మంది విద్యార్థులకు ఆంగ్ల బాషాలో మంచి పట్టు సాధించారన్నారు. అంతేకాకుండా ఎంఈవో రాజయ్య ఉన్నప్పుడు ఉపాధ్యాయులకు కూడా శిక్షణ ఇవ్వడానికి లింగాల రాజు వచ్చి ఇచ్చేవారన్నారు. ఎన్నో



అవార్డులు కూడా అతనికి రావడం జరిగిందన్నారు. అన్ని ఉపాధ్యాయ సంఘాలు సస్పెండైన ఉపాధ్యాయుడికి న్యాయం చేయాలని లెక్చరర్ భాస్కర్ కోరారు.

# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

- విద్యార్థులకు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా చర్యలు - 40% డైట్ చార్జీలు, 200% కాస్మెటిక్ చార్జీలను ప్రజా ప్రభుత్వం పెంచింది
- యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలతో విద్యార్థులకు సకల సౌకర్యాలు - గ్రీన్ ఛానల్ ద్వారా గురుకులాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపు
- భూపతి పూర్ బాలుర బీసీ రెసిడెన్షియల్ పాఠశాల జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే



సుల్తానాబాద్,డిసెంబర్ 14(జనంసాక్షి) : రాష్ట్రంలో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి నియోజకవర్గం సుల్తానాబాద్ మండలం భూపతి పూర్ లోని బాలుర బిసి గురుకుల పాఠశాల ,జూనియర్ కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు.కామన్ డైట్ మెన్యు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు బ్యాండ్ మేళాలు వాయిద్యాలు వాయిస్తూ జిల్లా అధికారులు గురుకుల పాఠశాల సిబ్బంది విద్యార్థులు పూలు జల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు.ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెన్యూ ను ఎమ్మెల్యే విజయ రమణారావుప్రారంభించారు. పాఠశాలలోని విద్యార్థులు తల్లిదండ్రుల అభిప్రాయాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,మానవ వనరులే రాష్ట్రంలోని బలమైన వనరులని, వీరి అభివృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి దాగి ఉందని అన్నారు. ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృడ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ధైర్యం చేసి డైట్ చార్జీలను గణనీయంగా పెంచి, నూతన డైట్ ప్రవేశ పెట్టామని అన్నారు.ప్రభుత్వం తమ కోసం ఉందనే నమ్మకం చదివే పిల్లలకు, తల్లిదండ్రులకు కలగాలని ఉద్దేశంతో కామన్ డైట్ లంచ్ కార్యక్రమం చేపట్టామని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.పిల్లలకు అందించే పౌష్టికాహారం, పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు అంశంలో గత పది సంవత్సరాలలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డైట్ చార్జీలు పెరగకపోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందించలేక ఉపాధ్యాయులు చాలా కష్టాలు పడ్డారని , వీటిని గమనించిన ప్రజా ప్రభుత్వం కమిటీ వేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 15 రోజులలో నివేదిక తప్పించుకొని 40 శాతం డైట్ చార్జీలు పెంచామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు రాష్ట్రంలోని 8 లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడతాయని, దీని వల్ల ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం 470 కోట్లు అదనపు భారం పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఖజానా పై భారం పడిన పిల్లల భవిష్యత్తు కోసం భరిస్తున్నామని, వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో ఈ శనివారం వారిని ఆహ్వానించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి నెలల తరబడి గురుకులాల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వీటిని పరిశీలించి పూర్తి స్థాయిలో క్లియర్ చేశామని అన్నారు. గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇకపై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించ కుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చదువుకు దూరమవుతున్న బాల కార్మికులు

## - బట్టీలలోనే బాల్యం మగ్గుతున్న వైనం



సుల్తానాబాద్,డిసెంబర్ 14(జనంసాక్షి) : సుల్తానాబాద్, ఎలిగేడు మండల పరిధిలో ఇటుక బట్టీలు పుట్టగొడుగులల వెలిశాయి. ఇటుక బట్టీల వ్యాపారంతో లక్షలు గడించవచ్చున్న,ఉద్దేశంతో కొంతమంది అక్రమార్కులు, నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా పర్యావరణాన్ని, పచ్చని పల్లెలతో పాటు, కార్మికుల, బాల కార్మికుల జీవితాన్ని నాశనం చేస్తున్నారు. వీరిని చూసి మరి కొంతమంది లాభాలు అధికంగా ఉంటాయని, ఎటువంటి పర్మిషన్లు లేకుండా కొత్త బట్టిలు పెడుతున్నారు. ఇటుక బట్టీలు పెట్టాలంటే సంబంధిత గ్రామపంచాయతీ, రెవెన్యూ, మైనింగ్ అధికారులను వద్ద నుంచి పర్మిషన్ తీసుకోవాలి. వారిచ్చే పర్మిషన్లకు అనుగుణంగా ఏ ఒక్క ఇటుక బట్టి ఉండడం లేదు. ఇటుక బట్టి నిర్వహించే ప్రాంతం కచ్చితంగా వ్యవసాయేతర భూమి అయి ఉండాలి. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ, బట్టి నిర్వహించే భూమి విస్తరణకు రాయాలిటీ కట్టాల్సిన అవసరం ఉంటుంది కానీ అది ఏ ఒక్క బట్టిలో అమలు కావడం లేదు బోర్లను పర్మిషన్ లేకుండా ఇస్టా ను రీతిలో తవ్వేస్తున్నారు. దీని వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. పక్క రాష్ట్రాలైన ఒరిస్సా, ఛత్తీస్ గఢ్, నుంచి కార్మికులను తరలిస్తున్నారు. పక్క రాష్ట్రాల నుంచి వస్తున్న కార్మికులు తమకు కార్మిక చట్టాలు వర్తించడం లేదని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చట్ట ప్రకారం అయితే, వాళ్లకు తినడానికి తిండి , కనీస నివాస సౌకర్యాలు ఉండాలి. అక్కడి నుండి వచ్చేవారు దళారులను నమ్మి మోసపోతున్నారు. దీనివలన మధ్యవర్తుల వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఆరు నెలల పాటు సాగే ఈ వ్యాపారంలో పక్క రాష్ట్రాలను నుంచి వస్తున్న వారు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. విద్య లేక చిన్న పిల్లలు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఇటుక బట్టీలలో పనిచేసే ప్రతి ఒక్కరికి యాజమాని ఆరోగ్యానికి సంబంధించిన ఇన్సూరెన్స్ చేయించాల్సి ఉంటుంది. ఇవి కానీ ఇవేమీ బట్టి నిర్వాహకులకు పట్టడం లేదు. ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికులకు ఎటువంటి సౌకర్యాలు ఉండవు. బట్టి నిర్వాహకులు కార్మికులను వారి అవసరం ఉన్నంతవరకు పని చేయించుకుంటున్నారు. కొన్ని చోట్ల ఇటుక బట్టి నిర్వహించే ప్రాంతంలో.. జీవనానికి సంబంధం ఉండదు. కావున ఎలాంటి ఇబ్బంది వచ్చిన కార్మికుడు ఎవ్వరికి చెప్పుకోలేని దిక్కు పరిస్థితుల్లో ఉంటున్నారు. ఒరిస్సా , ఛత్తీస్ గఢ్ నుంచి వచ్చిన ప్రతి కార్మికుడి వివరాలు చట్టప్రకారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పేరు నమోదు చేయాలి. కానీ బట్టి నిర్వాహకులకు ఇవేమీ పట్టడం లేదు. కార్మికులకు కనీస వసతులు, ఉండడానికి ఇల్లు, స్నానపు గదులు ఏర్పాటు చేయాలి. దీంతోపాటు తాగటానికి మంచినీరు, పిల్లలు చదువుకోవడానికి స్కూలు అందుబాటులో ఉండేటట్టు చూడాలి. ఇందులో సౌకర్యం లేకున్నా, ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారు.



# అయ్యప్ప మాలదారులకు అన్నదానం చేసిన అల్లం సత్యనారాయణ భాగ్యలక్ష్మి దంపతులు

సుల్తానాబాద్,డిసెంబర్ 14(జనంసాక్షి) :

నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం నీరుకుల్ల,రోడ్డులో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో సామాజిక సేవకులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అల్లం సత్యనారాయణ భాగ్యలక్ష్మి అయ్యప్ప మాల ధార స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గురుస్వామి మాటేటి శ్రీనివాస్ అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ అబ్బు బుచ్చిరెడ్డి, సభ్యులు తొర్రికొండ ప్రభాకర్ మాట్లాడుతూ అయ్యప్ప దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లం సత్యనారాయణ భాగ్యలక్ష్మి తో పాటు, ఆరేపల్లి రత్నం, గురు స్వామి మాటేటి శ్రీనివాస్, అయ్యప్ప మాల భక్తులు పాల్గొన్నారు.

అల్లం సత్యనారాయణ భాగ్యలక్ష్మి దంపతులను సన్మానించిన తొర్రికొండ ప్రభాకర్

అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన సామాజిక సేవ కులు అల్లం సత్యనారాయణ భాగ్యలక్ష్మి లను శనివారం కాంగ్రెస్ పార్టీ సుల్తానాబాద్ బీసీ సెల్ అధ్యక్షులు తొర్రి కొండ ప్రభాకర్, ఆలయ కమిటీ చైర్మన్ అబ్బు బుచ్చిరెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందజేసిన సామాజిక సేవకులు అల్లం సత్యనారాయణ భాగ్యలక్ష్మిలు అయ్యప్ప దయవల్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

# పాఠశాలలో పరిశుభ్రతకు లోటు లేకుండా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలి

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్**

**- సుల్తానాబాద్ లోని బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్**

పెద్దపల్లి,డిసెంబర్ 14(జనంసాక్షి) :

ప్రభుత్వ గురుకులాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పరిశుభ్రతకు ఎక్కడా లోటు లేకుండా సంబంధిత ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు.శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సుల్తానాబాద్ మండలం బాలికల బిసి గురుకుల పాఠశాలను సందర్శించి ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెన్యూ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ,గతంలో నిర్లక్ష్యం వహించిన డీఎస్సీని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేపట్టి 11 వేల మంది టీచర్లను ప్రజా ప్రభుత్వం భర్తీ చేసిందని, ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలోనే 55 వేల 143 నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించామని, ప్రభుత్వంలో ఉన్న ఖాళీల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రకటించామని అన్నారు.పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడ లోటు లేకుండా అధ్యాపకులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, అధ్యాపకులు అంతే జాగ్రత్తగా చూసుకోవాలని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని తెలిపారు.పిల్లలకు అందించే పౌష్టికాహారం, పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు అంశంలో గత పది సంవత్సరాలలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని అన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డైట్ చార్జీలు పెరగకపోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందించలేక ఉపాధ్యాయులు చాలా కష్టాలు పడ్డారని , వీటిని గమనించిన ప్రజా ప్రభుత్వం కమిటీ వేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 15 రోజులలో నివేదిక తప్పించుకొని 40 శాతం డైట్ చార్జీలు పెంచామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, ఎంపీడీవో దివ్యదర్శనరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మశ్రీ రాజూరి సద్గుణాచారికి జ్యోతిష్య శిరోమణి పురస్కారం

ముస్తాబాద్ డిసెంబర్ 14 (జనంసాక్షి)
ముస్తాబాద్ మండలం గూడెం వాస్తవ్యులు రాజూరి సద్గుణాచారి వాస్తు జ్యోతిష్య శాస్త్ర ప్రతిభకు పట్టం కడుతూ పురస్కారాలు అందుకోవడం విశేషం. 2024 డిసెంబర్ 11న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి పట్టణంలోనీ మహతి ఆడిటోరియంలో ఎన్ఎస్ లైవ్ ఆస్ట్రో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సభ్యులు వారు కేపీ, నాడీ సెమినార్ లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గూడెం వాస్తవ్యులు ప్రముఖ వాస్తు జ్యోతిష్య పురోహితులు విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ రాజూరి సద్గుణాచారికి టీటీడీ స్వామివారి 26వ తరం ప్రధాన అర్చకులు, జ్యోతిష్య పండితులు బ్రహ్మశ్రీ పీవీ రంగాచార్యులు, తెలంగాణ విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మశ్రీ డాక్టర్ కృష్ణమూర్తి ఆచార్యులు, బ్రహ్మశ్రీ కాసర్ల మనోహర్ శాస్త్రి, బ్రహ్మశ్రీ డాక్టర్ మహేష్ స్వామి డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా 'ఉత్తమ జ్యోతిష్య శిరోమణి ' బిరుదుతో సత్కరించారు. 2023 సెప్టెంబర్ 17న తెలుగు వెలుగు సాహితి వేదిక, విశ్వకర్మ జయంతీ పురస్కరించుకొని త్యాగరాజ గానసభలో కళా ప్రపూర్ణ బిరుదు అందుకున్నారు. డిసెంబర్ 10న ఆంధ్రప్రదేశ్ విజయవాడ బాలోత్సవ భవన్లో వాస్తు జ్యోతిష్యం రంగంలో మహానంది అవార్డు, 2024 ఫిబ్రవరి 4న స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వరంగల్ టీఎన్జీవో భవన్ లో వాస్తు జ్యోతిష్య పురోహితరంగంలో కీర్తి పురోహిత బ్రహ్మ



బిరుదు, క్రోధీనామ సం. ఉగాది రోజున హైదరాబాద్ త్యాగరాజ గాన సభలో వాస్తు రంగంలో మయూరి అవార్డు, సుందరయ్య విజ్ఞాన భవన్ లో విశ్వకర్మ లేజెండరీ సాహితీ సంస్థ అవార్డు అందుకున్నారు. తన వాస్తు జ్యోతిష్య ప్రతిభను గుర్తించి పురస్కారాలు అందజేసిన వారికి సద్గుణ చారి కృతజ్ఞతలు తెలిపారు.



## డైట్ మెనూ ప్రారంభించిన మంథని మున్సిపల్ చైర్పర్సన్

మంథని, (జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా మంథని లో సోషల్ వెల్ఫేర్ బాయ్స్, ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్ ,మైనారిటీ రెసిడెన్షియల్ గర్ల్స్, ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ మంథని లో డైట్ మెనూ ను మంథని మున్సిపల్ చైర్పర్సన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి శనివారం ప్రారంభించారు. పాఠశాల సందర్శనకు వచ్చిన అడిషనల్ కలెక్టర్ వేణు కి చైర్ పర్సన్ పెంద్రి రమా కి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్,మంథని చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నూతనంగా ప్రవేశపెట్టిన మెనూతో విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని గురుకులాల్లో చదువుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు బలమైన ఆహారం అందించడమే తమ ప్రభుత్వం లక్ష్యం అని,ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిండమే ప్రభుత్వ లక్ష్యం

రామడుగు(జనంసాక్షి): విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిండమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ మహిళా కమిషన్ చైర్పర్సన్ నెరెళ్ల శారద అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న న్యూ కమాన్ డైట్ కార్యక్రమాన్ని మండలంలోని వెదిర గ్రామంలో శనివారం బీసీ హాస్టల్, ఎస్సీ హాస్టల్లో ఆమె ప్రారంభించి విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడతూ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గురుకులాల్లో చదువుతున్న ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ లలో బలమైన ఆహారాన్ని అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు ,ఎమ్మెల్యేలు హాస్టళ్లను సందర్శిస్తున్నారని వివరించారు.గురుకులాల్లో చదువుతున్న 8 లక్షల మంది బలమైన ఆహారం అందించాలని నిపుణులైన డాక్టర్ల సమక్షంలో డైట్ మెనూ ఏర్పాటు చేసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకాల్లో ఒకే రకమైన డైట్ను ప్రారంభం చేశామని పేర్కొన్నారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలు దాగివున్న ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కో ఆప్షన్ ఎండీ శుక్రోద్దీన్, మాజీ సర్పంచ్ బాలాగౌడ్, శంకర్, వెదిర మాజీ సర్పంచ్ శేఖర్, ఎంపీటీసీలు, ఎంపీడీవో రాజేశ్వరి, ఎంపీఓ శ్రావణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్. ఎస్సీ హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, బీసీ హాస్టల్ వార్డెన్ అన్నపూర్ణ పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

బోధన్, డిసెంబర్ 14 ( జనంసాక్షి ) : సాలూర మండల కేంద్రంకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ పటేల్ కుమారుడు రాహుల్ పెండ్లి వేడుకలలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కాళ్లకు మొక్కి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిల్ల రామ్మోహన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ పటేల్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సాలూర గ్రామ కమిటీ అధ్యక్షుడు, సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్, అల్లె రమేష్, గ్రామస్తులు ఉన్నారు.





## పేదింటి వివాహానికి పుస్తె మట్టెలు వితరణ

ముస్తాబాద్ డిసెంబర్ 14( జనం సాక్షి)
ముస్తాబాద్ మండలం గూడూరులో పేదింటి గిరిగంటి పోషయ్య లక్ష్మి దంపతుల కుమార్తె నిహారిక వివాహానికి మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు పుస్తె మట్టెలు వితరణ చేశారు. శరత్ రావుకు పోశయ్య లక్ష్మి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

## నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందజేయాలి - గాజుల రాజమల్లు




సుల్తానాబాద్, డిసెంబర్ 14(జనంసాక్షి) : సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందజేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గాజుల రాజమల్లు సూచించారు. శనివారం శాస్త్రి నగర్ గురుకుల పాఠశాలలో జరిగిన సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి తో పాటు వైస్ చైర్మన్ బిరుదు సమత కృష్ణ హాజరై నూతన మెనూ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గాజుల రాజమల్లు మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మ స్థైర్యంతో చదువుకోవాలంటే నాణ్యమైన భోజనాన్ని అందజేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అన్ని గురుకుల పాఠశాలలకు మెనూ చార్జీలతోపాటు కాస్మటిక్ చార్జీలను పెంచారని తెలిపారు. అంతేకాకుండా జిల్లా స్థాయి అధికారులను గురుకుల పాఠశాలలో పర్యవేక్షణకు ఏర్పాటు చేయడం హర్షించ దగ్గవిషయమని తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తో పాటు తదితరులు విద్యార్థిని విద్యార్థు లు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు



సుల్తానాబాద్,డిసెంబర్ 14(జనంసాక్షి) : సుల్తానాబాద్ మండల కేంద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఈనెల 16 సోమవారం టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమెన్స్, మెన్స్,బాల బాలికలకు 11, 13,15,17,19 సంవత్సరాల విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు కోడం అజయ్, కార్యదర్శి బొల్లి సత్యనారాయణ తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు వర్జినల్ ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో హాజరుకావాలని అన్నారు.ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ చివరి వారంలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

## గురుకుల పాఠశాలలో కామన్ డైట్ మెనూ అమలు



ముస్తాబాద్ డిసెంబర్ 14 (జనం సాక్షి)
ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాలలో శనివారము ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు, తాసిల్దార్ సురేష్, కామన్ డైట్ మెనూ అమలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సురేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం డైట్ చార్జీలు నలభై శాతం పెంచిందని, కాస్మెటిక్ చార్జీలు 200 శాతం పెంచిందని, కామన్ డైట్ ప్లాన్ అంశాలపై తల్లిదండ్రులకు, విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలతో విద్యార్థులు శ్రద్ధాశక్తులతో విద్యాభ్యాసం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతోపాటు తల్లి దండ్రులకు కామన్ డైట్ లాంచ్ నిర్వహించారు. కామన్ డైట్ వివరాలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఎగ్జిబిషన్ నిర్వహించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది విద్యార్థులతో ముచ్చటించి విద్యార్థుల యొక్క విద్య పై సమస్య తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జన్మదిన వేడుకలు



మంథని, (జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ జన్మదిన వేడుకలను శనివారం యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీకాంత్ తో బర్త్ డే కేక్ కట్ చేయించి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ ఇన్చార్జి బర్ల శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, వినయ్, సురేష్, విజయ్, సందీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు

**వీణవంక డిసెంబర్ 14 (జనంసాక్షి):** వీణవంక మండలంలోని ఇటీవల అనారోగ్యానికి గురి అయి చికిత్స నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు వద్ద ఇటీవల లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ చెక్కులు రావడం జరిగింది.వీణవంక మండలం లోని పలు గ్రామాలు ఎలాబాక గ్రామానికి చెందిన తెడ్ల అశోక్ సీఎంఆర్ఎఫ్ చెక్ 20.000, లస్మక్కపల్లి గ్రామానికి చెందిన బొంకురి రాజయ్యకు 60000, ఘన్ముక్కుల గ్రామానికి చెందిన గుడిపాటి జన్నమ్మ, 35000, కొలిపాక లచ్చమ్మ 60000,లకు హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు చేతుల మీదిగా లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండీ సాహెబ్ హుస్సేన్,నాయకులు కట్కూరి ఉపేందర్ రెడ్డి,గెల్లు శ్రీనివాస్,కంకణాల జగదీశ్వర్ రెడ్డి,గొట్టే రాజయ్య, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నల్లగొని సతీష్,తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ముగిసిన శ్రీ దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాలు

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో శనివారం శ్రీ దత్తాత్రేయ స్వామి నవరాత్రి ఉత్సవములు ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజులపాటు జరిగిన ఈ నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని ఆలయంలో జరిగే దైవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. షష్టి తిథి నుండి పౌర్ణమి తిథి వరకు జరిగిన నవరాత్రి ఉత్సవాల్లో చివరి రోజు హొమగుండం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాత్రి 7 గంటల నుండి 10 గంటల వరకు 9 రోజులపాటు ప్రత్యేకంగా భజన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని అన్ని వాడల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని పురవీధుల గుండా శ్రీ దత్తాత్రేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. నవరాత్రి ఉత్సవములు అనంతరం అష్టమి తిథి రోజు శ్రీ అనగా దేవి వ్రత కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ పూజారి కొల్లారపు వెంకట రాజం తెలిపారు. చివరి రోజు అన్నదాన కార్యక్రమాన్ని లోకే మనోహర్, లోకే శరత్, మంథని రాహుల్ లు ఏర్పాటు చేశారు.



# విద్యార్థినులు అవకాశాలను వినియోగిస్తూ గొప్ప స్థాయికి ఎదగాలి

### జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి

మంథని, (జనంసాక్షి) :
రెసిడెన్షియల్ విద్యాలయాలో ఉన్న సదుపాయాలను వినియోగిస్తూ విద్యార్థినులు జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి అన్నారు. శనివారం జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి మంథని నియోజకవర్గం లోని ఎస్సి రెసిడెన్షియల్ బాలికల కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా తయారు చేసిన కొత్త డైట్ మెన్యూ ను, కాస్మెటిక్ చార్జీలను జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి ప్రారంభించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇబ్బందులు కలిగించకుండా ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచిందని అన్నారు. ప్రస్తుతం మనకు అందుతున్న అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ బాలికలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన సూచించారు. ఒక గొప్ప లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధన కోసం ప్రణాళికాబద్ధంగా శ్రమించాలని, మనం ఎటువంటి పరిస్థితుల నుంచి వచ్చిన ఉన్న సదుపాయాలు, విద్యను వినియోగించి గొప్ప విజయాలు సాధించవచ్చని అన్నారు. బాలికలు చిన్న లక్ష్యాలు కాకుండా పెద్ద కలలు కనాలని, జీవితంలో మనం గొప్ప స్థాయికి చేరుకున్న తర్వాత సమాజంలో నలుగురు సహాయం అందించి వారి ఎదు గుదలకు తోడ్పాటు అందించాలని అన్నారు. మన స్నేహితులలో ఎవరైనా ఇబ్బందికర పరిస్తితిలో ఉంటే సహాయం అందించాలని, ఇతరులతో కలిసే ఎదిగే ఆలోచన పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆశ కార్యకర్తల బస్సు యాత్ర విజయవంతం చేయాలి

మంథని, (జనంసాక్షి) :
ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం 18000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని పిఎఫ్ ,ఈఎస్ఐ ,ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని ,పని బారం తగ్గించాలని తదితర డిమాండ్స్ సాధనకై తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 17న పెద్దపల్లి జిల్లా కేంద్రానికి బస్సు జాతా వస్తున్నది ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆశ వర్కర్లు అందరు పాల్గొని జయప్రదం చేయాలని పెద్దపల్లి జిల్లా కమిటీ పిలుపునిస్తున్నదని ఆ సంఘం జిల్లా కార్యదర్శి జ్యోతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు బస్సుజాత పోస్టర్లను కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.జ్యోతి మాట్లాడుతూ .. బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు 18000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని సౌకర్యం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పని భారం తగ్గించాలని కోరుతున్న ప్రభుత్వం స్పందించకపోవడంతోనే రాష్ట్రవ్యాప్తంగా యూనియన్ గా బస్సు యాత్రను నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఆశా వర్కర్లకు కనీస వేతనం చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుందని జాబ్ చార్ట్ కూడా లేదని సర్వేలు చేంజ్ చేయిస్తున్నప్పటికీ ఎటువంటి పారితోషకం చెల్లించడం లేదని అన్నారు మరో పోరాటానికి ఆశ వర్కర్లు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వి అమృత, బి రమ, విజయ, గౌతమి, శ్యామల, లావణ్య, స్వప్న, కృష్ణవేణి మల్లేశ్వరి ,పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఆలయానికి నాగ భరణం బహూకరణ

ఇబ్రహీంపట్నం , డిసెంబర్ 14,(జనం సాక్షి)
ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గోదావరి నది ఒడ్డున ఉన్న గంగమ్మ ఆలయానికి జగిత్యాల పట్టణానికి చెందిన బాస అంజని ప్రకాష్ దంపతులు ఆలయ పురోహితులు ఓంకారి శర్మ , ఆలయ నిర్మాణ కర్త అక్కినపల్లి శంకర్ లకు అందించారు. ఈ సందర్భంగా అంజనీ ప్రకాష్ దంపతులు మాట్లాడుతూ ఆలయానికి నాగాభరణం బహుకరించి మొక్కలు తీర్చుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్ , నాయకులు దాసరి చిన్న రాజన్న , గజ రాజన్న తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు : అదనపు కలెక్టర్ డి.వేణు

మంథని, (జనంసాక్షి) : రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని లాంచ్ చేసిందని అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు మంథని నియోజకవర్గం లోని బిసి బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా తయారు చేసిన కొత్త డైట్ మెన్యూ ను అదనపు కలెక్టర్ డి.వేణు ప్రారంభించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ.. ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృడ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మెటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో సౌకర్యాలు కల్పించేందుకు యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాలను ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పిల్లలకు కల్పించే సౌకర్యాలు తల్లిదండ్రులకు తెలియాలనే ఉద్దేశంతో ఈ రోజు వారిని ఆహ్వానిస్తున్నామని అన్నారు. గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇక పై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించ కుండా కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.



పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడ లోటు లేకుండా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, ఉపాధ్యాయులు అంతే జాగ్రత్తగా చూసుకోవాలని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

◆ ఆరు గ్యారెంటీలపై అడిగితే కేసులు పెడుతున్నారు

◆ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హుజురాబాద్, డిసెంబర్ 14 ( జనంసాక్షి) :** హుజురాబాద్ నియోజకవర్గంలో వివిధ కారణాలతో అనారోగ్య పాలైన వారికి సుమారు 50 లక్షల రూపాయల విలువగల చెక్కులను శనివారం హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అందజేశారు. హుజురాబాద్ లోని తన నివాసంలో హుజురాబాద్ మండలానికి సంబంధించిన వారందరికీ సుమారు 16,21,500 లక్షల రూపాయల చెక్కులను అందించారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆర్ గ్యారంటీల అమలుపై నిలదీస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరెస్టులు చేయిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఎప్పటికీ అందుబాటులో ఉంటానని వారికి ఏ విధమైన ఆరోగ్య సమస్యలు ఉన్న తనను సంప్రదిస్తే వారికి తన వంతు సాయం అందిస్తానన్నారు. అనంతరం జమ్మికుంటరూరల్ 1,24,500, జమ్మికుంట టౌన్ సంబంధించి 9, 64,500 వీణవంక, ఇల్లంతకుంటల్ 77, 000, వీణవంక 18,95,500 ల విలువగల చెక్కులను నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చెక్కుల



పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పీ ఎస్ సి ఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, గందెశ్రీనివాస్, మండల అధ్యక్షుడు డాక్టర్ ఐలయ్య, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, ప్రతాప తిరుమల్ రెడ్డి అపరాధ ముత్యం రాజు, ఇమ్రాన్, కొండ్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# బేడ బుడగ జంగాలకు స్థలం ఉన్నవారికి ఆరు లక్షలు

◆ స్థలం ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లల్లో కూడా 40 శాతం కేటాయించాలి

◆ బేడ బుడగ జంగం - జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ప్రణవ్ కు వినతి

**హుజురాబాద్, డిసెంబర్ 14 (జనంసాక్షి ) :** బేడ బుడగ జంగాలకు స్థలం ఉన్నవారికి ఆరు లక్షలు, స్థలం ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లల్లో 40 శాతం కేటాయించాలని బేడ బుడగ జంగం - జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ ను బేడ బుడగ జంగం - జన సంఘం తరపున వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరిగిందని, ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలో పూరి గుడిసెలలో నివసిస్తున్న మా బేడ బుడగ జంగాలకు స్థలం ఉన్నవారికి ఆరు లక్షల రూపాయల చొప్పున 40 శాతం కేటాయించాల్సిందిగా కోరారు. స్థలం ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లల్లో కూడా 40 శాతం కేటాయించాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు తమ సమస్యను మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డికి వివరించి నిరుపేద బేడ బుడగజంగాలను ఆదుకోవాలని అన్నారు. గతంలో ఇచ్చిన పలు హామీలను కూడా నెరవేర్చి ఎస్సి ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. కాగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారని బేడ బుడగ జంగంబి జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో బేడా బుడగ జంగం రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉప్పుమడుగు కేజీబీవీ పాఠశాలలో దుప్పట్లు పంపిణీ



**రాయికల్ డిసెంబర్ 14 (జనంసాక్షి ):** రాయికల్ మండలం ఉప్పుమడుగు గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన దుప్పట్లను మండల తహసిల్దార్ ఖయ్యూం, మండల విద్యాధికారి రాఘవులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. శోభారాణి, సిబ్బంది కలిసి విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.

# మధ్యాహ్నం భోజనం ఖర్చుల పెంపు..

కొత్త చార్జీల మెనూ విడుదల..

గురుకుల పాఠశాలలో అకస్మాత్తుగా మధ్యాహ్న భోజనం తనిఖీ..






**గంభీరావుపేట డిసెంబర్ 14 (జనంసాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని నర్మల గ్రామంలో ఉన్నటువంటి, తెలంగాణ సంక్షేమ గురుకుల పాఠశాలను, మధ్యాహ్న భోజనం ఆకస్మాత్తుగా తనిఖీ ప్రభుత్వ ఆదేశాల మేరకు, మెస్ చార్జీల, పెంపులతో, మండల అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ, పరిశీలించారు. శనివారం రోజు నుండి ప్రభుత్వం ప్రవేశపెట్టిన, మంచి నాణ్యమైన భోజనం అందించాలని, సంకల్పంతో చేపట్టినటువంటి, మధ్యాహ్నం భోజనం గురుకుల పాఠశాల లో పరిశీలించారు, పాఠశాల ప్రిన్సిపాల్ సుగుణ మాట్లాడుతూ భోజనం ఖర్చులు పెంచిన వివరాలు, ఐదో తరగతి నుండి ఏడో తారీఖు వరకు గతం 950 రూపాయలు ఉంటే ఇప్పుడు 1130 రూపాయలు పెంచుతూ మరియు 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు 1100 నుండి 1740 వరకు 11 నుండి 12వ తరగతి వరకు 1500 నుండి 2100 ఒక్కొక్కరికి భోజనం ఖర్చులు పెంచారు. మరియు వారంలో రెండు రోజులు అరటి పండ్లు, వారానికి రెండు రోజులు, ఆరెంజ్ పండు, వారంలో ఒక్కరోజు షేపు, జామకాయ, నెలకు 26 కోడిగుడ్లు, నాలుగుసార్లు చికెన్, రెండుసార్లు మటన్, వీటితోపాటు స్నాకే కాకుండా, టీ బిస్కెట్ అందిస్తామని చెప్పారు, గురుకులాలే కాకుండా, బీసీ వెల్ఫేర్ ఎస్సీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, మహాత్మా గాంధీ జ్యోతి పూలే ప్రభుత్వానికి సంబంధించిన అన్ని పాఠశాలలో మేస్చార్జీలు మరియు చిన్నపిల్లలకు 75 రూపాయల నుండి 170 రూపాయల వరకు మేస్చార్జీలు పెద్ద పిల్లలకు 250 రూపాయలకు పెంచడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, హమీద్ తోపాటు మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ, డైరెక్టర్లు, పర్శ హనుమాన్లు, సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# సువర్ణ భారతి మహోత్సవం..



**గంభీరావుపేట డిసెంబర్ 14 (జనం సాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని లింగన్నపేట లో ఆదివారం రోజున సువర్ణ, భారతి మహోత్సవం లో భాగంగా శ్ర జగద్గురు, భారత తీర్థ మహాస్వామి గురుపూజ కార్యక్రమము, ఆదివారం రోజు సాయంత్రం పాదుక ఊరేగింపు, భారతి తీర్థ స్వామి పాదక పూజ తర్వాత అన్నదాన కార్యక్రమాలు చేపడతామని లింగన్నపేట భక్త బృందం తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఈనెల 17న దివ్యాంగుల చలో హైదరాబాద్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 14 (జనంసాక్షి)** విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 17వ తేది దివ్యాంగుల చలో హైదరాబాద్ ఉందని విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్ అన్నారు. శనివారం ఆయన పత్రికా ప్రకటనలో కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్షానికి వినతి పత్రాలు ఇవ్వడానికి ప్రభుత్వం ఎన్నికల సమయంలో పెన్షన్ 6000 ఉచిత రావాణా సౌకర్యం,2016, దివ్యాంగుల చట్టం పూర్తి స్థాయిలో అమలు, బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ, ఉన్నత విద్య ఉద్యోగాల రిజర్వేషన్లు, అమలు చేయాలని డిమాండ్ తో వెళ్లనున్నారు. అదేవిధంగా పంచాయతీ ఎన్నికల్లో రిపబ్లికన్, ప్రతి జిల్లా కేంద్రంలో దివ్యాంగుల భవనం నిర్మాణం చేయాలని కోరనున్నట్లు తెలిపారు. మరిన్ని డిమాండ్లను, పూర్తి సంక్షేమ పథకాల్లో అర్హులైన దివ్యాంగులను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ కమిటీ చైర్మన్ పంగ ఈశ్వర్,, వైస్ చైర్మన్ నితీష్ రెడ్డి, సీనియర్ నాయకుడు రంగ్యానాయక్, పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సి. ఎం. కప్ పోటీలకు అల్లీ పూర్ క్రీడాకారులు

**రాయికల్ డిసెంబర్14(జనంసాక్షి):** ఇటీవల రాయికల్ మండలం లోని భూపతి పూర్ లో జరిగిన మండల స్థాయి సి. ఎం. కప్ పోటీల్లో అల్లీ పూర్ క్రీడా కారులు పాల్గొని కబడ్డి, ఖో,వాలీబాల్ పోటీల్లోపల్గొని ప్రతిభ కనబరచి ఈ నెల 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జగిత్యాల లో జరిగే జిల్లా స్థాయి పోటీలకు గణేష్, మనోజ్, రిశ్వంత్, గోవర్ధన్, మణితేజ, రీశ్వంత్, శేషిప్రియా, చైత్ర, శ్రీనిధి, నిటిష, సంజన, విశ్వేష్లు ఎంపికైనట్లు గ్రామ కార్యదర్శి శేఖర్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ లు పిడి కృష్ణ ప్రసాద్ లు తెలిపారు. ఎంపికైన క్రీడా కరులను గ్రామ పెద్దలు, నాయకులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

◆ గతంలో కంటే త్వరగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

◆ అర్హులైన వారిని ఆదుకునే భాధ్యత మా ప్రభుత్వానిది..

◆ అధైర్య పడకండి అండగా ఉంటాం..

◆ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్..

**హుజురాబాద్, డిసెంబర్ 14 ( జనం సాక్షి) :** ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రుల పాలై, ప్రమాదవశాత్తూ జరిగిన సంఘటన పట్ల అలాంటి వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉదారతతో అర్హులైన ప్రతి లబ్ధిదారున్ని ఆదుకుంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ పట్టణ,మండల,జమ్మికుంట పట్టణ మండల,వీణవంక,ఇల్లంతకుంట మండలాల 74మంది లబ్ధిదారులకు 32 లక్షల 54 వేల విలువచేసే సిఎంఆర్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కష్టంలో తోడుండి మాకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు సంఘీభావం తెలిపిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 14 (జనంసాక్షి) :
సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రం లో కలెక్టరేట్ వద్ద గత కొన్ని రోజులు గా తమ డిమాండ్లు పరిష్కరించాలని చేపట్టిన సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం న్యాయం చేస్తుందని, ఎవరు ఆందోళన పడొద్దని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టు కుంటుందని, ఉద్యోగులందరికి న్యాయం జరిగే విధంగా వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

## ఉద్యోగుల డిమాండ్ల ప్రభుత్వం నెరవేర్చాలి



ముత్తారం డిసెంబర్ 14(జనంసాక్షి)
విద్యాశాఖ సమగ్ర రిక్షాలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధుల నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేసి పేస్కేల్ ఇవ్వాలని పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు డెమోక్రటిక్ ఫెడరేషన టీచర్స్ రాష్ట్ర కౌన్సిలర్ చేగొండ రాజకుమార్ మద్దతుగా శనివారం రోజున ధర్నా శిభిరాన్ని సందర్శించి సంభభావం తెలియ చేసారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్యాలు వాళ్ళ రాజకీయ స్వార్థం కోసం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం అనేక ఉచిత పథకాలతో అత్యదిక బడ్జెట్ వున్న తెలంగాణ రాష్ట్రాన్ని అత్యధిక అప్పుల రాష్ట్రంగా మారుస్తున్నారని ప్రభుత్యంలో గత 18 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్న ఎస్ సి ఏ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని ఆరో పించారు.

**అధిక పని భారంతో జీవిత కాలం సేవలు**

అందిస్తున్న ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల న్యాయమైన డిమాండైనా రెశు ్యలరైజేషన్ ఫేస్కేల్, జీవితభీమా, ఆరోగ్య భీమాలను తక్షణమే నెర వేర్చాలని ప్రభువ్యాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో జేఏసీ జిఏఎస్ డిఈయుఎస్, ఎస్ఎస్ఏ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ని కలిసిన జగిత్యాల టీఎన్జీవో కార్యవర్గం

జగిత్యాల డిసెంబర్ 14 (జనం సాక్షి బ్యూరో)
టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవో నూతన కార్యవర్గం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పుష్పగుచ్చం అందించి మర్యాదపూర్వకంగా కలవటం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ నూతన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగులకు సంబంధించి పెండింగ్ డీఏలు మంజూరు మరియు పిఆర్సి అమలు, సిపిఎస్ రద్దుచేసి పాత పింఛన్ విధానం అమలుచేయుట, ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అమలు వంటి ఉద్యోగుల ప్రయోజనాల గురించి ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సాహెద్ బాబు, సహాధ్యక్షులు మహమూద్, ఉపాధ్యక్షులు రవిందర్, సంయుక్త కార్యదర్శులు రాజేందర్, మమత, సుగుణాకర్, మధుకర్, భువనేశ్వర్, హరిప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి : మాజీ జెడ్పీటిసి మనోహర్ రెడ్డి

**నాగిరెడ్డిపేట, డిసెంబర్ 14 జనంసాక్షి...**
రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర మాజి జడ్పిటిసిల పోరం ప్రధాన కార్యదర్శి,మండల మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలతో పాటు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ అమలులో పూర్తిగా విఫలమయ్యా రని ఎద్దేవా చేశారు.రైతు రుణమాఫీ చేయడంలో విఫలం కావడంతో, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ పేరిట రైతులకు లేని ఆంక్షలు కొర్రీలు పెట్టి కేవలం 40 నుంచి 60 శాతం మందికి మాత్రమే రుణమాఫీని వర్తింప చేశారని మండలం లోని సుమారు 2500 మంది రైతులకు ఋణ మాఫీ కలేదని ఆరోపించారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి బూటకపు హామీలు ఇచ్చారని,రైతులకు రైతు బంధు కింద 15,000 ఇస్తామన్న పథకం పత్తా లేకుండా పోయిందని, కౌలు రైతులకు 12 వేలు,,ఊసే లేదని, కళ్యాణలక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీ కూడా తుంగల తొక్కారని, మహిళలకు 2,500 పెన్షన్ ఇప్పటి వరకు ఇవ్వలేదని,ఆవేదన వ్యక్తం చేశారు. యువత కు ఉద్యోగాల కల్పన లేదని 6 గ్యారంటీ లకే దిక్కు మొక్కులేదని,కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందన న్నారు. ఏక కాలంలో రుణం పొందిన రైతులకు రుణ మాఫీ



చేయాలని కోరారు.రుణ విముక్తు లను చేయా లని, రైతు బంధు వెంటనే విడుదల వేయాలని మాజీ జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి కోరారు.



## దత్తాత్రేయ ఆలయంలో దుద్దిళ్ళ శ్రీను బాబు దంపతుల ప్రత్యేక పూజలు

మంథని, (జనంసాక్షి) :
మంథని నియోజక వర్గం పరిధిలోని కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో దత్త నవరాత్రుల సందర్భంగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబు దంపతులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి మూలవిరాట్ కు విశేష ఉపచార పూజలు నిర్వహించి దూపదీప నైవేద్యాలను సమర్పించారు. దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన గణపతి హెూమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీను బాబు దంపతులకు తీర్థప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం శ్రీను బాబు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, దత్తాత్రేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరు పై చూపాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, నాయకులు ఎస్ఎస్ అన్వర్, వనం రామచంద్ర రావు, కెక్కర్ల శ్రీనివాస్, తీగల సమ్మయ్య, బాపూరావు, గొర్రె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఎల్ఓసీ చెక్కు అందజేత

ముత్తారం(జనంసాక్షి )
ముత్తారం మండలం ఓడేడ్ గ్రామానికి చెందిన అల్లాడి సంపత్ రావు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చేరి వైద్య ఖర్చుల కోసం బాధపడుతు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబుకి విషయాన్ని తెలపడంతో ఆయనను నిమ్స్ ఆసుపత్రి లో చేర్పించి వారి ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోవడంతో సంపత్ రావు చికిత్స కోసం ఐటి శాఖ మంత్రి వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 2,50,000 వేల రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం ( ఎల్ ఓ సి )చెక్కు ను శనివారం రోజున శ్రీధర్ బాబు వ్యక్తిగత పి ఏ చేతులమిదిగా బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు రాష్ట్ర ఐ టి పరిసరాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కి ప్రత్యేక చొరవ చూపినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.



## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి) :
తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని ముత్తారం మండలంలోని ఓడెడు గ్రామానికి చెందిన అల్లాడి సంపత్ రావు కు 2.50 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేసి ఇప్పించారు. సంపత్ రావు నిమ్స్ ఆస్పత్రిలో కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి 2.50 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శనివారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామనారావు

సుల్తానాబాద్,డిసెంబర్ 14(జనంసాక్షి) : సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 4, 5 వార్డులలో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్లకు శనివారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై శంకుస్థాపన చేశారు. దాదాపు కోటి 68 లక్షలతో నిర్మాణం చేయనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజలింగం, మోబిన్, కిషోర్, రఫిక్, తొర్రి కొండ ప్రభాకర్, గాదాసు రవి, రాజయ్య, అబ్బయ్య, కౌన్సిలర్లు పారుపల్లి జ్ఞానేశ్వరి, అల్లంకి సత్యనారాయణ, పళ్ళ మురళి, తో పాటు పహీం తదితరులు పాల్గొన్నారు.







## నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**కాంగ్రెస్ గ్రామ గృహ కమిటీలు సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి**

**ఏఎంసి చైర్మన్ బండారి పరమేశ్వర్**

గాంధారి డిసెంబర్ 14 (జనం సాక్షి)
గాంధారి మండల కేంద్రంలోని గ్రామాల వారిగా గృహ కమిటీ సభ్యులు ప్రతి ఒక్క గ్రామంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ ఆయా శాఖల వారితో గ్రామాలలో సరైన అర్హులకు పేద నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గురించి వచ్చే విధంగా తోడ్పడాలని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం దానిని సరైన పద్ధతిలో తీసుకెళ్లే విధంగా తోడ్పడాలని ఇందులో ఎలాంటి అవకత అవకలకు అవకాశం ఇవ్వద్దని అన్నారు. దీనికి అనుగుణంగానే ప్రతి ఒక్క గ్రామంలో గృహ కమిటీలతో పాటు గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు, పాల్గొనవలసిందిగా ఏఎంసీ చైర్మన్ బండారి పరమేశ్వర్ పేర్కొన్నారు.



## అంగరంగ వైభవంగా అరట్టు ఉత్సవం

పిట్లం,డిసెంబర్14,(జనం సాక్షి)
మండల కేంద్రంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం అంగరంగ వైభవంగా అరట్టు ఉత్సవాన్ని నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలోని పుర వీధుల్లో ఊరేగించారు. చిన్నారుల నృత్యాలు,స్వాముల నృత్యాలు భజన,డిజే చప్పుల మధ్య ఊరేగింపుగా శోభాయాత్ర నిర్వహించారు.మధ్యాహ్నం చెరువు కట్ట శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో చక్ర తీర్థ స్నానం చేయించి,తిరిగి ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం స్వాములకు పుట్నాల భగవాన్ దంపతులు స్వాములకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో ఆలయ.కమిటి సభ్యులు, గురుస్వాములు, మాలధారణ స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ టీం కొరకై 12 మంది విద్యార్థుల ఎంపిక



జుక్కల్ డిసెంబర్ (జనంసాక్షి):
కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని కౌలాస్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్స్ టీం ఎన్నికను నిర్వహించడం జరిగిందని నిజామాబాద్ %ఽ% కామారెడ్డి ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గంగ మోహన్ చక్రు, ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్ లు తెలియజేశారు. ఈ ఎంపిక ప్రక్రియలో 85 మంది క్రీడా కారులు పాల్గొన్నారు .ఇందులో ప్రతిభ కనబరిచిన 12మంది క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది. ఇట్టి క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో జనవరి నెల 2025 హైదరాబాదులో నిర్వహించబోయే రెండవ ఆల్ ఇండియా ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొనడం జరుగుతుందని జిల్లా పరిషత్ కౌలాస్ లో పనిచేస్తున్న పిడి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ ఎంపికప్రక్రియలో పి ఇ టిలు ప్రవీణ్, లింగం సీనియర్ క్రీడాకారులు మహేష్, భాను తదితరులు పాల్గొన్నారు.



## మదన్ మోహన్ కు మంత్రి పదవి రావాలని పాదయాత్ర

**ప్రజల కోసం సేవ చేస్తున్న ఎమ్మెల్యే**

**మంత్రి పదవి రావాలని భగవంతుని ప్రార్థిస్తున్న కాంగ్రెస్ నాయకులు**

గాంధారి డిసెంబర్ 14 (జనంసాక్షి)
ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు మంత్రి ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ మండల నాయకులు గాంధారి భోగలింగేశ్వరం నుంచి బుగ్గ రామేశ్వర ఆలయం వరకు శనివారం పాదయాత్ర నిర్వహించారు. విద్యావంతుడు,మేధావి, ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తున్న మదన్ మోహన్కు మంత్రి పదవి ఇస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ సీనియర్ మండల నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.



## మదన్మోహన్ రావుకు మంత్రి పదవి రావాలని పాదయాత్ర

గాంధారి డిసెంబర్ 14( జనం సాక్షి)
ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్మోహన్, గాంధారి మండల మాజీ ఎంపిటిసి సభ్యుడు తూర్పు రాజులు మండలంలోని భోగేశ్వర ఆలయం ప్రత్యేక పూజలు చేశారు. భోగేశ్వర ఆలయం నుండి బుగ్గ రామేశ్వర అలయం వరకు పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. బడుగు, బలహీన వర్గాల నేత ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు మంత్రి పదవి రావాలని పాదయాత్ర చేశామన్నారు. వెనుకబడిన నియోజకవర్గ ఎల్లారెడ్డి అభివృద్ధి కావాలంటే మదన్ మోహన్, మంత్రి పదవి రావాలని పూజలు చేశారు.కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పేర్కొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

నాగిరెడ్డిపేట,డిసెంబర్ 14 (జనంసాక్షి):
మండల ఎస్సీ హాస్టల్ను మండల స్పెషల్ ఆఫీసర్ రత్నం,ఎంపీడీవో ప్రభాకర్ కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం అందించాలని సంబంధించిన సిబ్బందికి ఆదేశించారు.శనివారం ఎస్సీ బారుల హాస్టల్ను తనిఖీ చేశారు.హాస్టల్లో మధ్యాహ్న భోజనం విద్యార్థులతో కలిసి చేశారు.సమయపాలన పాటించి భోజనం అందించాలని ఆదేశించారు.పిల్లల తల్లిదండ్రులు హాస్టల్కు వచ్చిన కలిసి భోజనం చేశారు,హాస్టల్లోనే కూరగాయలు సాగు చేస్తున్నామని ఆదేశించారు,మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నామని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డర్ రాములు తదితరులు పాల్గొన్నారు.





## చదువుతో భవిష్యత్తులో ఏదైనా సాధించవచ్చు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 14 (జనం సాక్షి)
విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని,జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం పౌష్టికాహార ప్రణాళికను అమలు చేస్తూ, వారికి మంచి ఆరోగ్యం, భవిష్యత్తును అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతన మెను పట్టిక విధానం లో విద్యార్థుల కు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలనే ఉద్దేశ్యం తో రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు ఆశ్రమ పాఠశాలలు మోడల్ స్కూల్స్ లలో ప్రభుత్వం డైట్ చార్జీలు 40 శాతం పెంచి అన్ని సంక్షేమ హాస్టళ్లలో ఒకే విధమైన మెనూ పాటించాలని, మరియు కాస్మోటిక్స్ చార్జీలు 200 శాతం పెంచి విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, కామన్ మెనూ కార్యక్రమం అమలు లో భాగంగా కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ కామారెడ్డి లో హాజరై విద్యార్థుల తో మాట్లాడి అనంతరం విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ మరియు మంచి నడవడికతో టీచర్ లు చెప్పే పాఠాలు, మంచి విషయాలు శ్రద్ధ గా విని మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాల న్నారు. జీవితంలో మంచిగా చదవడం వల్ల ఏదైనా సాధించవచ్చని ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. సిబ్బంది తో మాట్లాడుతూ. రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎలాంటి పొరపాట్లు జరగకుండా పరిశుభ్రత విషయం లో పలు జాగ్రత్తలు తీసుకోవాలని, వంటకు ఉపయోగించే నీటి ట్యాంక్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలనీ సూచించారు.

## జిల్లా లోని అన్ని మండలాల్లో నూతనంగా బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 14 (జనం సాక్షి)
ఒక బూత్ లో 100 ప్రాథమిక సభ్యత్వాలు అయితేనే బూత్ కమిటీ ఎన్నిక జరగాలని,బూత్ కమిటీల ఎన్నిక అనంతరం అందరి సమన్వయంతో మండల కమిటీ ఏర్పాటు చేయాలని,బీజేపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు.బీజేపీ సభ్యత్వ నమోదు, క్రియాశీల సభ్యత్వ నమోదు, సంస్థాగత ఎన్నికలు, బూత్ కమిటీలు, మండల కమిటీల ఎన్నికల విషయమై సంఘటన సర్వే కార్యక్రమంలో భాగంగా నేడు బీజేపీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, అసెంబ్లీ కన్వీనర్ లు, మోర్చ అధ్యక్షుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా లోని అన్ని మండలాల్లో అర్హత సాధించిన బూత్లలో నూతనంగా బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలనీ అన్నారు. ఒక బూత్ లో 100 ప్రాథమిక సభ్యత్వాలు అయితేనే బూత్ కమిటీ ఎన్నిక జరగాలనీ అన్నారు. బూత్ కమిటీలె పార్టీ కి పునాదులు అని బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటేనే అన్ని స్థాయిల్లో ఎన్నికలు గెలవగలమని మహారాష్ట్ర లో పార్టీ అదే విధంగా గెలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణ తార, రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్,నేరెళ్ల ఆంజనేయులు, బాణాల లక్ష్మారెడ్డి, రాజులు, కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, రాము, అసెంబ్లీ కన్వీనర్ లు లక్ష్మారెడ్డి, లింగా రావ్, శ్రీనివాస్, నాయకులు మోటూరి శ్రీకాంత్ వేణు,బాలరాజు, సంతోష్ రెడ్డి,నెహ్యాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఓ.సి.పి-2 ఉపరితల గనిలో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు



రామగిరి, డిసెంబర్ 14(జనంసాక్షి) : సింగరేణి సంస్థ వ్యాప్తంగా డిసెంబర్ 9 నుండి 21 వరకు నిర్వహిస్తున్న 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా రామగుండం-3 ఏరియా లోని ఓసిపి-2 ఉపరితల గనిలో భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ డెబ్బులాల్ బైద్య, సభ్యులు పర్యటించారు. వారికి ముందుగా ప్రాజెక్ట్ అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ డెబ్బులాల్ బైద్య మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ధ వహించరాదని, అనుక్షణం అప్రమత్తతో ఉంటూ భద్రతతో విధులు నిర్వహిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు. గతంలో జరిగిన ప్రమాదాలు, సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని అన్నారు. గత ఏడాది వార్షిక భద్రతా పక్షోత్సవాల్లో సాధించిన బహుమతి (రోలింగ్ షీల్డ్) ను అందజేసి అభినందించారు. అదేవిధంగా ఈ వార్షిక భద్రతా పక్షోత్సవాల సందర్భం గా నిర్వహించిన వివిధ ట్రేడ్ టెస్టులలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు బహుమతి ప్రధానం చేశారు. తదుపరి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఉద్యోగులందరికి భద్రతపై అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం ఈ భద్రతా పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, సూపర్వైజర్లు ఉద్యోగులకు భద్రత పట్ల మరింత అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తనిఖీ బృందాన్ని, ఉద్యోగులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదనంతరం గని లోకి వెళ్లి పని స్థలాలలో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.హెచ్.ఎన్.గుప్తా, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, సేఫ్టీ ఆఫీసర్ ఆసిఫ్ యాసిన్, తనిఖీ బృందం సభ్యులు షేక్ మిన్హాజుద్దీన్, వీరన్న, ఎల్.దయాకర్, యం.ప్రసాద్, పి.ఆదినారాయణ, యం.మురళీకృష్ణ, యం.డి.మొహిద్దీన్ సాధిక్, ఆర్.వెంకటేశ్వర్లు, కత్తులరాజు, పిట్ సెక్రెటరీలు కె.వెంకటస్వామి, ఆర్.మనోహర్, సేఫ్టీ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## తూముల ద్వారా నీరును విడుదల చేసిన అధికారులు

ముస్తాబాద్ డిసెంబర్ 14 (జనం సాక్షి)

ముస్తాబాద్ మండల ప్రజలు ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న రైతులు డిసెంబర్ మొదటి వారంలో నారుమడ్లు పోసుకునే సమయం దగ్గర పడుతుండడంతో , ఎగువ మానేరు నీటిపారుదల శాఖ డి ఈ రవికుమార్ ఆధ్వర్యంలో ఎగువమానేర్ కెనాల్ ద్వారా తూములను విడుదల చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎక్కువ మానేరు నుండి, లోతుకుంటకు నీరు చేయడం జరిగింది త్వరలోనే ముస్తాబాద్ మండలానికి చేరుకుంటుంది, రైతులు మీ పొలాలకు పోయేటువంటి పిల్ల కాలువలను శుభ్రం చేసుకొని సిద్ధంగా ఉండాలని రైతులకు పిలుపునిచ్చారు, నీరు మాత్రం వృధా పోనీయకుండా పొలాలకు మాత్రమే పోయేటట్టు ఏర్పాటు చేసుకోవాలని రైతులను కోరారు ఈ కార్యక్రమంలో, సుప్రవేధర్ రాజు , నీటి పనుల శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## జానకంపేట సహకార సంఘం డైరెక్టర్ ఆకస్మిక మృతి

ఎడపల్లి, డిసెంబర్ 14 ( జనంసాక్షి ): జానకంపేట్ సహకార సంఘం డైరెక్టర్ బండారి లక్ష్మణ్ ఇటీవల హఠాత్తుగా మరణించగా శనివారం సొసైటీ చైర్మన్ మిద్దె నరేందర్, డైరెక్టర్లు, సంఘ సిబ్బంది కలిసి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే సహకార సంఘం కార్యాలయంలో బండారి లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి రెండు నిమిషాల మౌనం పాటించారు.

## పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

ముస్తాబాద్ డిసెంబర్ 14 (జనం సాక్షి)

ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన కాశోల్ల విష్ణు (ఇండో టిబిటన్ బార్డర్ పోలీస్) మరియు మచ్చ ప్రకాష్ (సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్) జనరల్ డ్యూటీకి విభాగంలో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలను సాధించారు. వీరిద్దరి మాటలు చిన్నప్పటినుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని గ్రామస్తులు యూత్ సహకారంతో ముందుకు వచ్చినట్లు తెలిపారు, గ్రామస్తులు , యూత్ సభ్యులు సన్మానం చేసి అభినందనలు తెలిపారు.





## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని కలిసిన జిల్లా టీఎన్జీవో కార్యవర్గం

జగిత్యాల బ్యూరో , డిసెంబర్ 14 (జనం సాక్షి) ,

టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవో నూతన కార్యవర్గం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలవటం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగులకు సంబంధించి పెండింగ్ డీఏలు మంజూరు మరియు పిఆర్సి అమలు, సిపిఎస్ రద్దుచేసి పాత పింఛన్ విధానం అమలుచేయుట, ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అమలు వంటి ఉద్యోగుల ప్రయోజనాల గురించి ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సాహెద్ బాబు, సహాధ్యక్షులు మహమూద్, ఉపాధ్యక్షులు రవిందర్, సంయుక్త కార్యదర్శులు రాజేందర్, మమత, సుగుణాకర్, మధుకర్, భువనేశ్వర్, హరిప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థులే.. ఉపాధ్యాయులైన వేళ

ముస్తాబాద్ డిసెంబర్ 14 (జనం సాక్షి)

ముస్తాబాద్ మండల కేంద్రంలోని మహర్షి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు ఆయా సబ్జెక్టులలో పాఠాలు బోధించడం కొత్త అనుభూతిని ఇచ్చిందని విద్యార్థులు తమ ఒక్కరోజు అనుభవాన్ని తెలిపారు.ఒక్కరోజు బోధించడమే చాలా కష్టంగా ఉందని అలాంటిది మా అల్లరిని భరిస్తూ మాకు అర్థమయ్యే రీతిలో బోధించడం నిజంగా ఉపాధ్యాయుల పట్ల గౌరవం, బాధ్యత పెరిగిందని ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు అన్నారు. పిల్లలందరూ ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని ఉపాధ్యాయ బృందం పేర్కొన్నారు.

## విద్యతోనే బంగారు భవిష్యత్తు
## బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో



ఎడపల్లి, డిసెంబర్ 14 ( జనంసాక్షి ) :

విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యపడుతుందని అందువలన ప్రతీ విద్యార్థి మెరుగైన విద్యాభ్యాసాన్ని పెంపొందించుకోవాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో స్పష్టం చేశారు. శనివారం ఎడపల్లి మండల కేంద్రంలోని గురుకుల కళాశాల పాఠశాలలో పెరిగిన డైట్, కాస్మోటిక్ చార్జీలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థుల కోసం లక్షల రపాయలతో అన్ని వసతులను ఏర్పాటు చేస్తుందన్నారు. పెరిగిన మెనూ ప్రకారం రాష్ట్రంలోని ఎనిమిది లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలిగిందని సబ్ కలెక్టర్ వివరించారు. అయితే విద్యార్థులు విద్యతోపాటు క్రీడలపై సైతం మక్కువ పెంచుకొని రాణించాలని కోరారు. ప్రభుత్వం అందించే అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ గంగాశంకర్, ఎడపల్లి మండల ఎంఈఓ సాయిలు, ఎడపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వీణవంక మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
## హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

వీణవంక డిసెంబర్ 14 (జనం సాక్షి)

వీణవంక మండలంలో పలు గ్రామాలలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు దరఖాస్తు చేసుకోగా వారికి శనివారం సుమారు 19,00,000 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను వీణవంక లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.వారి వెంట నాయకులు ముసిపట్ల తిరుపతి రెడ్డి,మాడ సాధవ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ మాడూరపు విజయ్ భాస్కర్ రెడ్డి,కామిడీ శ్రీనివాస్ రెడ్డి,పోతుల నరసయ్య,బొబ్బల సమ్మిరెడ్డి, తిరుపతి, భానుచందర్,ఎండి యాసీన్,సమ్మయ్య తోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీలో అవకతవలపై శ్రీధర్‌బాబే బాధ్యత వహించాలి

◆ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్



రామగిరి, డిసెంబర్ 14(జనంసాక్షి) : రామగిరి మండలంలోని నాగేపల్లి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అవకతవకలకు మంత్రి శ్రీధర్‌బాబే బాధ్యత వహించాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించి జరిగిన అవకతవకలకు సంబంధించిన ట్రక్ షీట్లను, వే బిల్లులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ... కొనుగోలు కేంద్రంలో ఉన్న కాంటాను ట్యాంపరింగ్ చేసి ఒక్కో బస్తాకు కిలో ఆరు వందల గ్రాముల వడ్లను దోచుకుంటున్నట్లు శుక్రవారం నిర్ధారణ అయినా ఇప్పటి వరకు చర్యలు చేపట్టలేదన్నారు. రైతులు నేరుగా దొంగతనాన్ని బయటపెట్టిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదంటే దీని వెనుక పెద్ద నాయకుల ఒత్తిడి ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. సీసీ తెచ్చిన వే బిల్లులో ఒక్కో లారీకి సుమారు ఆరు క్వింటాల్లు తేడా ఉన్నట్లు నిర్ధారణ జరిగిందని, మొత్తం వే బిల్లులు తీసుకురాకుండా వే బిల్లులు మాయం చేశారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో ఒక్క వడ్లగింజ కూడా అదనంగా తూకం వేయకుండా పకడ్బంధీగా అమలు చేస్తున్నామన్న మంత్రి శ్రీధర్‌బాబు ఈ దోపిడీకి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల నుండి సుమారు 200 క్వింటాళ్లకు పైగా ధాన్యం దోపిడీకి గురైనట్లు పత్రికల్లో వార్తలు వచ్చినా, నేరుగా ఐకేపీ జిల్లాస్థాయి అధికారుల పరిశీలనలో తేలినా ఇప్పటి వరకు చర్యలు ఎందుకు చేపట్టడం లేదని, దీనిలో వాటాదారులు ఎవరెవరని ఆయన ప్రశ్నించారు. శ్రీధర్‌బాబు మాటలు నమ్మి రైతులు నిర్రందిగా ఉంటే వారిని నిలువునా దోపిడీకి గురిచేసిన వారిని ఎందుకు ఉపేక్షిస్తున్నారని, రైతులకు జరిగిన నష్టాన్ని వెంటనే తిరిగి ఇప్పించి బాధ్యులపై చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. శ్రీధర్‌బాబు సొంత నియోజకవర్గంలో జరుగిన ఈ దోపిడీ ఒక్క నాగేపల్లిలోనే జరిగిందా లేక మంథని నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతుందా పూర్తి స్థాయి విచారణ జరుపాలని, దీనికంతటికీ శ్రీధర్‌బాబే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు శెంకేషి రవందర్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, మాజీ సర్పంచ్‌లు కొండవేన ఓదెలుయాదవ్, గాజుల ప్రసాద్, బుర్ర శంకర్‌గౌడ్, నాయకులు కాపురవేన భాస్కర్, దామెర శ్రీనివాస్, కొండవేన ప్రభాకర్, కొండవేన సుధాకర్ తదితరులు ఉన్నారు.

# సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యోగుల కుటుంబాలకు ఆటల పోటీలు



రామగిరి, డిసెంబర్ 14(జనంసాక్షి) : సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలకు దీపాలంకరణ పోటీలు, ఆటల పోటీలు, ఉత్తమ పర్యావరణహిత గృహాలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఏరియా అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 18 న మధ్యాహ్నం 3:30 గంటలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఇ.ఆర్. క్లబ్ నందు సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలకు ఆటల పోటీలు, 19 న మధ్యాహ్నం 3:30 గంటలకు మహిళా ఉద్యోగులకు జి.యం. కార్యాలయ ఆవరణలో ఆటల పోటీలు, ఈ నెల 20 న ఉదయం 9 గంటలకు సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ ప్రాంగణంలో సింగరేణి ఉద్యోగుల కుటుంబాల చిన్నారులకు వెల్ బేబీ షో పోటీలు, అదే రోజు మధ్యాహ్నం 3:30 గంటలకు స్థానిక కమ్యూనిటీ హాల్ నందు దీపాలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. వెల్ బేబీ షో పోటీలలో పాల్గొనేవారు డిస్పెన్సరీ కార్యాలయం నందు సంప్రదించి చిన్నారుల టీకాల కార్డు తో పాటు, ఉద్యోగి గుర్తింపు కార్డు అందజేసి నమోదు చేయించుకోవాలని కోరారు. ఉత్తమ పర్యావరణహిత గృహాలంకరణ పోటీలలో పాల్గొను ఉద్యోగులు ఈ నెల 19 సాయంత్రం 5 గంటల లోపు జి.యం. కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు సంప్రదించి వారి పేరు, క్వార్టర్ వివరాలతో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ నెల 23న ఉదయం 9 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించనున్న సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు



కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 14 (జనంసాక్షి) లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి , లయన్ చింతల కిషన్ పటేల్, జోన్ చైర్ పర్సన్ లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ ఆధ్వర్యంలో రేకుర్తిలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపెల్లి పెద్దలచ్చమ్మ, తాళ్లపెల్లి చిన్నలచ్చమ్మ, కరీంనగర్ పట్టణం హనుమాన్ నగర్ కు చెందిన కేతిరెడ్డి సరోజన, హౌసింగ్ బోర్డ్ కాలనీ వీరబ్రహ్మేంద్ర వృద్ధ ఆశ్రమం కు చెందిన పి శ్యామ్ సుందర్, సత్యనారాయణ, బి.అంబవ్వ, వి. మల్లవ్వ, పెద్ది నరసమ్మ, గంగాధర్, నారాయణ లకు రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్, ట్రస్ట్ మెంబర్ ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సహకారంతో ఇప్పటివరకు 145 ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి, పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో కాటం వెంకటరమణారెడ్డి, ఆస్పత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్, జగన్ వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# ఆర్ఎంపి పిఎంపి ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం

బోయిన్ పల్లి డిసెంబర్ 14 (జనం సాక్షి) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని ఆర్ఎంపి పి.ఎం.పి భవనంలో మండల ఆర్ఎంపి పిఎంపి ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఈ కార్యక్రమంలో మండల ఆర్ఎంపి పిఎంపి అధ్యక్షులు మంగళంపల్లి రాజేశం బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,బోయినపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిన ఎల్లేష్,వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఉపేందర్,పిట్టల రమేష్ యువజన కాంగ్రెస్ జిల్లా, మండల అధ్యక్షులు కొడాగాని వెంకటేష్, ఏనుగుల అనిల్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు గంగిపెల్లి లచ్చయ్య, ల్యాగల దేవయ్య,కొప్పుల నాగేష్, మేడదూల రాజేష్,శ్రీకాంత్ చారీ, లక్ష్మను, ఎండి బాబు, పోరెడ్డి మల్లారెడ్డి, దిలీప్ రెడ్డి మండల ఆర్ఎంపి,పీఎంపీ సభ్యులు పాల్గొన్నారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో "ఆలయ" పేరిట ఘనంగా జరిగిన వార్షికోత్సవ ఘనంగా వేడుకలు



కరీంనగర్, డిసెంబర్ 14 (జనంసాక్షి) :

స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఆలయ అనే పేరుతో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ప్రముఖ విద్యావేత్త, పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంస్కృతుల సమ్మేళనం అనే అంశం ఆధారంగా జరిగిన అలయ అనే ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనలతో అలరించారు. కళ్ళు చెదిరే నృత్యాలు, హృదయ స్పందనలను పెంచే పాటలు, ఆలోచనలను రేకెత్తించే నాటకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా భారత దేశం లోని వివిధ రాష్ట్రాల సంస్కృతులు ప్రతిబింబించేలా, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర గొప్పతనం గురించి ప్రదర్శింప బడిన నృత్యాలు వార్షికోత్సవ అనుభవాన్ని మరింత శోభాయమానం గా మార్చాయి. ఈ విద్యాసంవత్సరంలో స్కాలర్‌షిప్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 6 నుండి 9వ తరగతుల విద్యార్థులకు మొదటి బహుమతి రూ.50,000, ద్వితీయ బహుమతి రూ.35,000, తృతీయ బహుమతి రూ. 25,000, 4 , 5 స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10,000 మొత్తం 5,20,000 రూపాయల నగదు బహుమతులను డా.ఇ.ప్రసాదరావు అందజేశారు. ఈ విద్యాసంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సహా, ఓవరాల్ ఛాంపియన్షిప్ , ప్రత్యేక కార్యకలాపాలలో తరగతి ఉపాధ్యాయులను డా.ఇ.ప్రసాదరావు జ్ఞాపికలతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఈ.ప్రసాద్ రావు మాట్లాడుతూ... విద్యార్థులు భవిష్యత్తులో నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పోటీ పడుతూ ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పారమిత స్కాలర్‌షిప్ పరీక్ష ను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకల విద్యార్థులకు ఒక అద్భుతమైన అనుభవం మాత్రమే కాదు, వారిలోని సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించేలా చేశాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, టి.యస్.వి. రమణ, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, రబీంద్ర పాత్రో, భవాని, సరిత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లు, ప్రముఖ విద్యావేత్తలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాబోయే నాలుగేళ్లలో అన్ని హాస్టళ్లకు పక్కా భవనాలు

**మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 14 (జనంసాక్షి) : అందరికీ ఉచిత విద్య , వైద్యం అందించడమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని విద్యార్థుల వసతి గృహాల్లో కామన్ డైట్ మెనూ అమలు చేయడంలో భాగంగా జిల్లాలోని మానకొండూర్ మండలం దేవంపల్లి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో శనివారం కొత్త మెనూ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. రాబోయే రోజుల్లో అన్ని సంక్షేమ హాస్టళ్లకు పక్కా భవనాలను నిర్మిస్తామని తెలిపారు. ఇప్పటికే తిమ్మాపూర్ లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ మంజూరైన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, సంక్షేమ హాస్టల్లలో వేరువేరు రకాలుగా మెనూ ఉండటం వల్ల ఇబ్బందులు కలిగేవని అన్నారు. విద్యార్థులంతా సమానమేనని, అందరికీ ఒకే రకమైన మెనూ అమలు చేయడం హర్ష నీయమని తెలిపారు. ఈ సందర్భంగా నూతన డైట్ మెనూ అమలుకు సంబంధించిన పుస్తకాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ ఆవిష్కరించారు. విద్యార్థుల నృత్య, యోగ, బుర్రకథ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డిఓ శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లి ఓదెలు యాదవ్, ఎంఈఓ మధుసూదనాచారి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బాబు, ప్రిన్సిపాల్ జగన్నాథం పాల్గొన్నారు.






# గురుకులాల్లో సంక్షేమ వసతి, గృహాల్లో మెరుగైన వసతుల కల్పనే లక్ష్యం

**కరీంనగర్ జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్**

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 14 (జనం సాక్షి) : రాష్ట్రవ్యాప్తంగా అన్ని గురుకులాల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు గత ఎనిమిది సంవత్సరాలుగా డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచక గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మంచి పౌష్టికాహారంతో పాటు మంచి కాస్మోటిక్స్ అందించాలని నలభై శాతం డైట్ కాస్మోటిక్ చార్జీలను పెంచిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని కరీంనగర్ జిల్లా మనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ అన్నారు. నగరంలోని రేకుర్తి రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్స్ పాల్ ఆహ్వానం మేరకు కరీంనగర్ నియోజక వర్గం ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్‌తో కలిసి హాజరైనారు. బాలికల గురుకుల కళాశాలలో నూతన మెనును వారు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు పరచడంతో పాటు గురుకులాలలో విద్యార్థుల గురించి క్రీడాకారుల గురించి ఆలోచన చేసి అన్ని విధాలుగా ఆదుకుంటున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని అన్నారు. హాస్టల్లో శు చి, శుభ్రతను పాటించాలని కామన్ మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురుకులాల్లో అనేక వసతులను ఏర్పాటు చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పురమల్ల శ్రీనివాస్, కొత్తపల్లి మున్సిపల్ కమీషనర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లేయిక్ ఖాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి నేహాల్ అహ్మద్, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కలిముద్దీన్, బాలబాద్రి , శంకర్, మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ అజీం తదితరులు పాల్గొన్నారు.



# డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన ఘనత కాంగ్రెస్‌దే..

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 14 (జనంసాక్షి) : రాష్ట్రవ్యాప్తంగా అన్ని గురుకులాల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు గత ఎనిమిది సంవత్సరాలుగా డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచక గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మంచి పౌష్టికాహారంతో పాటు మంచి కాస్మోటిక్స్ అందించాలని నలభై శాతం డైట్ కాస్మోటిక్ చార్జీలను పెంచిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల కళాశాలలో నూతన మెనును నరేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు పరచడంతో పాటు గురుకులాలలో విద్యార్థుల గురించి క్రీడాకారుల గురించి ఆలోచన చేసి అన్ని విధాలుగా ఆదుకుంటున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని అన్నారు. హాస్టల్లో శుచి, శుభ్రతను పాటించాలని కామన్ మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. పిల్లల తల్లిదండ్రులు గురుకులంలో అందుతున్నటువంటి ఆహార పంపిణీ చూసి, స్వయంగా వాళ్లు ఆహారాన్ని తిని, సంతోషాన్ని వ్యక్తం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని తెలిపారు. గురుకులాల్లో అనేక వసతులను ఏర్పాటు చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు అందరి తరపున నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను పెంచి విద్యార్థులకు మంచి పౌష్టికారాన్ని అందించి అనేక రకాల వసతులను కల్పిస్తున్నటువంటి సందర్భంలో టీచర్లను సైతం భర్తీ చేసినటువంటి క్రమంలో విద్యార్థులు మంచిగా చదువుకొని వందకు వందశాతం మార్కులు తీసుకురావాలని తాము చదువుకున్న విద్యాసంస్థకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.



# ప్రజా ప్రభుత్వంలో విద్యకు మొదటి ప్రాధాన్యత

- పదేళ్ల బిఆర్ఎస్ సర్కార్ విద్యను నిర్వీర్యం చేసింది : ఎమ్మెల్యే బాలు నాయక్
- బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకులాల్లో ఒకే విధమైన మెనూ అమలు
- విద్యార్థులు కోరిన వెంటనే నూతన బోరు, రిక్వెస్ట్ బస్టాప్ మంజూరు





కొండమల్లేపల్లి, డిసెంబర్ 14 (జనంసాక్షి) : హాస్టల్లలో చదివే విద్యార్థులకు పరిశుభ్రమైన నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులకు అందించే భోజనాల్లో నాణ్యత తగ్గితే సహించేది లేదని నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉద్యోగులను సర్వీస్ నుండి తొలగిస్తామని గురుకుల విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్య, భోజనం వసతి కల్పించాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.మండల కేంద్రంలోని చెన్నారం గ్రామ పంచాయతీ దేవత్ పల్లి గేట్ లో గల తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాలలో శనివారం న్యూ కామన్ డైట్ మెనూ ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించారు. గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో వసతి గృహాలు, వంటగదిని, స్టోర్ రూమ్, తరగతి గదులను తనిఖీ చేశారు. వంటగదిలో వంటవారితో మాట్లాడుతూ ఎంత మంది వంట వాళ్ళు ఉన్నారని వివరాలు అడిగారు. విద్యార్థులకు కొత్త పాత బియ్యం కలిపి పెడుతున్నారా విడివిడిగా పెడుతున్నారా అని నిర్వాహకులను ప్రశ్నించారు. చేతులు శుభ్రంగా కడుక్కున్న తర్వాతే వండాలని కూరగాయలు కడిగిన తర్వాతే వండాలని బియ్యం సైతం బాగా శుభ్రం చేసి కడగాలని ఆదేశించారు. ఏ ఒక్క విద్యార్థి అనారోగ్యానికి గురికావడానికి వీలులేదని, అలాంటిది జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రిన్సిపల్ గదిలోకి వెళ్లి పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయుల రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్, ఇండెంట్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణంలోని నూతన భవనాల పెండింగ్ వివరాలను కాంట్రాక్టర్‌తో చరవాణిలో మాట్లాడి భవనాలను తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల టాయిలెట్స్ పరిసరాలను క్షుణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గురుకుల విద్యార్థులకు నీటి సమస్య బాగా ఉందని అడిగిన వెంటనే మిషన్ భగీరథ ఒక గంట ఎక్కువ ఇవ్వాలని ఏఈను ఆదేశించారు. అనంతరం నూతన బోర్ వేయాలని బోర్వెల్‌ను పిలిపించారు. విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు ఎస్టి గురుకుల పాఠశాల ముందు రిక్వెస్ట్ బస్టాప్ ను ఏర్పాటుకు ఆర్టీసీ డిఎంను ఆదేశించారు. ఎస్టి గురుకుల పాఠశాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్ఐ ముత్యాల రామ్మూర్తికి ఆదేశించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్, కొండమల్లేపల్లి స్పెషల్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, పంచాయతీ సెక్రటరీ రేణుక, మిషన్ భగీరథ డిఈ నగేష్, ఏఈ మల్యాద్రి, ఎస్టి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శారద, వైస్ ప్రిన్సిపాల్ ఇంద్రావతి, భారతి, డైట్ ఇన్చార్జ్ నాగమణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎంఏ కైసర్ ఖాన్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కొర్ర రాంసింగ్, మాజీ ఎంపిటిసిలు జగన్ నాయక్, రాజు నాయక్, మాజీ సర్పంచులు భీమ్ సింగ్, రాములు నాయక్, లాలు నాయక్, అనిత రాములు నాయక్, మాద్గుల యాదగిరి మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

